



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 24 | సంచిక : 34 | ది. 2-4-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# పేదల కోసం సంపద సృష్టిస్తాం

- పేదరికం నిర్మూలనకే పీ4
- బటన్లు నొక్కామంటున్నారు.. వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం
- అనవసర విమర్శలు చేసే వారిని ప్రజలు నిలదీయాలి
- ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ - స్కూళ్లు తెరిచే నాటికి నియామకాలు పూర్తి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పర్చూరు నియోజకవర్గం, కొత్తగొల్లపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేత







**బాపట్ల జిల్లా,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

**వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం..** బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే కారణం. 43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీన వర్గాలే . బెదిరించినా భయపడకుండా ఎదురొడ్డి పోరాడారు. జెండా మోశారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.

**అసమర్థ ప్రభుత్వంలో అప్పులే మిగిలాయి..** గత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశాం. రాష్ట్రాన్ని సర్వనాశం చేసిపోయారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చింది. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాలి. సంపద సృష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు మిత్రులు పవన్ కల్యాణ్ , నేనూ , బీజేపీ జతకట్టాం. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

**పేదల కళ్లలో ఆనందం చూస్తున్నా..** నేను ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. 28 రకాల పింఛన్లు ఇస్తున్నాము. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ. 33,100 కోట్లు వ్యయం చేస్తున్నాం. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఏపీనే. రూ. 200 పింఛను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్యెన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 9 గంటలకే 80 శాతం, తొలిరోజే 98 శాతం మందికి పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను.

**ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్..** రాజధాని అమరావతి పనులకు శ్రీకారం చుట్టాం. నాలుగేళ్లలో అమరావతికి పూర్వ వైభవం తెస్తాం. ఏపీ జీవనాడి పోలవరం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రవ్యాప్తంగా 200కి పైగా అన్నక్యాంటీన్లు పెట్టి పేదలకు భోజనం పెడుతున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు మంజూరు చేసింది. విశాఖకు రైల్వే జోన్ వస్తోంది. గత ఐదేళ్ల రోడ్లు ఎలా ఉన్నాయో చూశారు. ఆ గుంతల రోడ్లలో ఆస్పత్రికి వెళ్తూ దారి మధ్యలోనే గర్భిణీ డెలివరీ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే రోడ్ల మరమ్మతులు చేపట్టాం. భవిష్యత్ లో రోడ్లన్నీ అద్దంలా మెరిసిపోతాయి. ఈ నెలలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి జూన్ లోగా కొత్త టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ మే నెలలో తల్లికి వందనం ఇస్తాం. దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలండర్లు ఏడాదికి 3 ఇస్తున్నాం. కేంద్రం ఇచ్చే ఆరువేలతో కలిపి రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు వేస్తాం. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఈనెలలోనే మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు నేడు ఒక వ్యవస్థగా మారినందుకు ఎంతో గర్వంగా ఉంది.

**అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు..** 47 సంవత్సరాలుగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా, నవ్యాంధ్రలోఆరో సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం లభించింది. ఇది నాకు ప్రజలిచ్చిన అరుదైన గౌరవం. ఏ నాయకుడికి ఈ అవకాశం దొరకలేదు. పేదరికం లేని సమాజమే నా ఆశయం. సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన

### పేదలకు ఆర్థిక భరోసా..

కొందరి ఆదాయం కంటే పింఛను ద్వారానే ఎక్కువ వస్తోంది. ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లిన వారు పింఛను అందుకోలేకపోయేవారు. అలాంటి వారికి గత ప్రభుత్వంలో పింఛను ఇవ్వలేదు. కానీ మన ఎన్డీఏ ప్రభుత్వంలో మూడో నెలలోనైనా పింఛను తీసుకునే అవకాశం కల్పించాము. అలా రెండు నెలలు వరుసగా పింఛను తీసుకోని వారు మన రాష్ట్రంలో 93,324 మంది ఉన్నారు. వీరికి పింఛను ఆపేస్తే ప్రభుత్వానికి రూ. 74 కోట్లు మిగులుతుంది. కానీ పేదలకు ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ఆ సొమ్ము చెల్లిస్తున్నాము. అలాగే మూడు నెలలకూ పింఛను తీసుకోనివారు 16 వేలమంది ఉన్నారు. వారికీ రూ. 14 కోట్లు చెల్లిస్తున్నాం. భర్త చనిపోయిన భార్యకు వెంటనే పింఛను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. పింఛన్ల పంపిణీని టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. పింఛను ఇంటికి తెస్తున్నారా లేదా, మర్యాదగా ఇస్తున్నారా లేదా అనే దానిపై నేను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నాను. తెలంగాణ-రూ.2,016, తమిళనాడు-రూ. 1000, కేరళ-రూ.1600 , కర్ణాటక-రూ.600, యూపీ, ఒడిశాలో రూ. 500 చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. సంక్షేమం ఇవ్వలేదనే వారికి ఇదే సమాధానం.

---

మూడో విడత నామినేటెడ్ పదవులు రెడీ....

# ఈసారి వారికి లేనట్టే!



**అమరావతి, ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మూడో విడత నామినేటెడ్ పదవుల ప్రకటనకు సీఎం చంద్రబాబు సిద్ధపడుతున్నారు. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన ఆశలు ప్రారంభం అయ్యాయి. ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పదవులను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 47 మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించారు. అయితే మూడో విడత జాబితా పై చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈసారి పార్టీ కోసం పని చేసిన నేతలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరిన వారికి ఇప్పుడే ఛాన్స్ లేదని తేల్చేశారు. ముందుగా పార్టీలోకి వచ్చినవారు పని చేయాలని.. తమ పనితీరు మెరుగు పరుచుకున్న తర్వాత వారికి అవకాశం ఇస్తామని చంద్రబాబు తేల్చి చెబుతున్నట్లు సమాచారం.

**అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలకు చైర్మన్లుగా..** అయితే ఈసారి ప్రధానంగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలకు చైర్మన్ లను ప్రకటిస్తారని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చాలా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలకు ఇంతవరకు నియామకాలు పూర్తి చేయలేదు. అటువంటి వాటికి మూడో జాబితాలో అవకాశం ఇస్తారని తెలుస్తోంది. నగరాల అభివృద్ధిలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల పాత్ర చాలా కీలకం. అందుకే వాటి పై కీలక నేతలు ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా కొందరు మాజీలకు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. అటువంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

**ఎన్నికలకు ముందు వారు జంప్..** 2024 సాధారణ ఎన్నికలకు ముందు చాలామంది నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు. అటువంటివారు తమకు నామినేటెడ్ పదవులు ఇస్తారని ఆశించారు. టిడిపిలోకి రావడం వల్లే పార్టీ అభ్యర్థుల విజయానికి దోహదపడ్డామని వారు భావిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి చేరిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే నామినేటెడ్ పదవులు ఎంపిక విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచన చేస్తున్నారు. వందలాదిగా ఖాళీలు ఉన్న పదవులు భర్తీ, రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించాల్సి ఉంది. ముందుగా ఓ 47 మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వందల కొలిది మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఇంకోవైపు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే స్థానిక సంస్థల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా నడుస్తోంది. అందుకే పిఎసిఎస్ లకు పాలకవర్గాలను నియమించి కూటమిని మరింత యాక్టివ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేల కొలదిగా ఉన్న పిఎసిఎస్ లతో పాటు మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలు వస్తాయని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

---

# ఏపి కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్



**అమరావతి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. ఇవాళ(మంగళవారం) మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

---

# ఆయిల్ పాం రైతులకు శుభవార్త - మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఆయిల్ పాం రైతులకు మంచిరోజులు వచ్చాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. టన్ను ఆయిల్ పాం గెలల ధర రూ. 21000 చేరిందని, మా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రూ. 8,500 పెరిగిందని మంత్రి తెలియజేశారు. దీని ద్వారా



64,582 మంది ఆయిల్ పాం రైతులకు అదనపు లబ్ధి చేకూరనుందని మంత్రిగారు తెలిపారు. మా ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి వివిధ పథకాలను రైతులకు అందిచడం ద్వారా వ్యవసాయ మరియు అనుబంధ రంగాలను లాభదాయకంగా మార్చడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంటనూనెల డిమాండును దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆ సందర్భంగా ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులివ్వడం జరిగిందని, ఇప్పటివరకు సుమారు 2.43 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల యాజమాన్యం మరియు అంతర పంటల సాగు కొరకు 45,548 మంది రైతుల ఖాతాలలోకి రు.72 కోట్లను మా ప్రభుత్వం జమ చేసిందని, రైతులకు అధిక ధరలను అందించి, ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని అన్నారు. ముడి పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ప్రోత్సహించుటకు చర్యలను తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం ద్వారా, కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముడి పామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 27.5%కు పెంచింది. ఇందుకు అనుగుణంగా, మా ప్రభుత్వం వచ్చిన కొత్తలో 2023 మార్చి నాటికి టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.14,174/- గా ఉండగా, ఈ నెల టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.21,000/- కు పెరిగిందని అన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని పెద్ద మొత్తంలో రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.

---


**మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా కోర్టులో కృష్ణాజిల్లా, గుడివాడ**

**I.D.OP NO :113/2023**

Between:
Allam Anusha @ manikonda Anusha
---------Pettioner
And
Allam Bala Sleeva Reddy S/o LurthuMarreddy, Christian, Aged 41 years, Realestate Business, R/o D.No:1-25/2 Patibantla, Pedakurapadu Mandal, Narsaraopeta, JCJC Palnadu District Cell.No. 9949213143
---------Rescpondanont

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పై రెస్పాండెంటుకు పేపరు ప్రకటన ద్వారా నోటీసును సర్వుచేయించుటకు పై పిటీషనను ది॥ 28/04/2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం గం॥ 10.30 పై కోర్టులో రెస్పాండెంటు స్వయంగా గాని వారి అడ్వకేటు గారి ద్వారా కాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ పై రెస్పాండెంటు పరోక్షమందు వారికి వ్యతిరేఖంగా తీర్మనించబడునని యిందుమూలంగా తెలియజేయ్యుటమైనది.

**(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)**

**K.V.RAMA KRISHNA REDDY** LLB.,
ADVOCATE
GUDIVADA.
Cell : 9490881180

గుడివాడ
24-03-2025



**IN THE COURT OF VII[th] ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**

O.S.No.205/2024

Between:
Adusumilli Rangadhama Rao
------------ Plaintiff
And
Vellanki Srinivasa Rao
And Others
------------ Defendant

పై నెంబరు దావాను ప్రామిసరి నోటు బాకీ రాబట్టు నిమిత్తం ప్రతివాది పై వాది దాఖలు చేసుకొనియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనని కారణంగా ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది.07-04-2025 తేదీన ఉదయం 10.30గం॥లకు ప్రతివాది హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల దావాను మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

**(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**అల్లు కృష్ణకిషోర్**
**యమ్.వి.చిరంజీవి**
అడ్వకేట్స్
మారుతినగర్, విజయవాడ

విజయవాడ
31-03-2025




# చౌక ధరల దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక ధరల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సాయి నగర్ చౌక ధరల దుకాణలలో పేద ప్రజల కోసం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ రఫీయా బేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), మల్లికార్జున్, మెడ శ్రీను, శ్రీనివాస్, రహీమ్, సంజీవ , మిట్టు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు...



**దుండిగల్ ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయనకు విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన.

**-మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి.**



**కూకట్ పల్లి ఏప్రిల్ 1(వార్తాప్రభ):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు, కూకట్ పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్ బి డివిజన్ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టిఆర్ఎస్ నిన్నటి బి ఆర్ ఎస్ రేపటి విఆర్ఎస్ పార్టీ) అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి.బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమున, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# చలో ఢిల్లీ ధర్నాకు తరలి వెళ్లిన ప్రభుత్వ విప్

**వేములవాడ, ఏప్రిల్ 1(వార్తాప్రభ)** దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్2 న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్లో నిర్వహించే బీసీల పోరు గర్జన కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ బిసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉన్నారు.

# సమిష్టి కృషితో 100% ఉత్పత్తి!!

● రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా ● 'ఓసిపి5 ఆర్జీవన్'కు మణిహారం ● కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ● సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు ● తాగునీటి సమస్యపై పకడ్బందీ ఏర్పాట్లు ● సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** సమిష్టి కృషితో 100% ఉత్పత్తి, రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా సాధ్యమైందని సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జీఎం కార్యాలయం మీడియా సమావేశంలో మార్చి నెల అలాగే వార్షిక బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదికత వివరాలను వెల్లడించారు. ఆర్జీవన్ పరిధిలోని ఓపెన్ కాస్ట్, అండర్ గ్రౌండ్ గనుల ద్వారా మార్చి నెలలో 166% రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరిగినది అని సంతోషం వ్యక్తం చేశారు. 2024 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2025 మార్చి 31వ తేదీ వార్షిక బొగ్గు ఉత్పత్తి 100% పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. 'ఓసిపి5 ఆర్జీవన్'కు మణిహారం అని, కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించారు. సిఎస్ఆర్ నిధులతో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్, గోదావరి నది సమ్మక్క సారలమ్మ ఆలయ పరిసరాల్లో వివిధ అభివృద్ధి పనులకు టెండర్ అవార్డు చేసినట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించబడి పూర్తవుతాయని అన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పకడ్బందీ ప్రణాళికలు తీసుకున్నట్లు చెప్పారు. మీడియా సమావేశంలో ఎస్ఓటు జీఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ వెంకటేశ్వరరావు, డీజీఎం (పర్సనల్) డి.కిరణ్ బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, వరప్రసాద్, రవీందర్ రెడ్డి, హనుమంతరావు, ధనలక్ష్మి భాయి, రాజన్న, వీరారెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల అక్రమ అరెస్టులకు.. బిజెపి శ్రేణుల నిరసన




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ):** భారతీయ జనతా పార్టీ నాయకులందరినీ మియాపూర్ పోలీస్ స్టేషన్ లో అక్రమ అరెస్టులు చేయడం జరిగింది. రెండు రోజుల నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రభుత్వానికి చెందిందనీ అక్రమంగా ఆ భూమిని బుల్డోజర్లతో క్లీన్ చేస్తున్నందుకు అది యూనివర్సిటీ స్థలం అని చెప్పి హెచ్ యు విద్యార్థులు దాన్ని వ్యతిరేకిస్తూ ఉంటే మద్దతు తెలపటానికి హెచ్ యు సందర్భనానికి బయలుదేరుతున్న బిజెపి కార్యకర్తలని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసిస్తున్నామనీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,జిల్లా నాయకులు హరికృష్ణ,గుండె గణేష్ ముదిరాజ్,విజేందర్ సింగ్,ప్రభాకర్,గంగారం మల్లేష్, పాపయ్య,డేవిడ్,రవికాంత్, ముఖేష్,కే ప్రసాద్,వారిని, ముందస్తు అరెస్టు చేశారు

# హైడ్రా కమిషనర్... కబ్జాలు జారా దేకో సార్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 1 (వార్తాప్రభ):** చెరువులు,కుంటలను కాపాడుతామని ఎంతో అర్భాటంగా ప్రారంభించిన హైడ్రాకు తాజాగా



జరుగుతున్న కబ్జాల విషయం తెలియయడం లేదు అంటే ఎవరు నమ్మరు. ఎందుకంటే ప్రభుత్వం లో పనిచేస్తున్న అధికారులకు రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలు,వ్యవస్థలు, వివిధ శాఖలకు సంబందించిన వివరాలు అధికారుల వద్ద ఉంటాయి.కానీ ఎవరైనా అడిగితే మాత్రం తెలియదు,అవునా చూస్తాము అంటారు.శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ లోని పెద్ద కుంట చెరువు 121 సర్వే నెంబర్ లో గల చెరువు స్థలం లో దాదాపు 300 గజాల కు పైగా ఉన్న స్థలాన్ని కబ్జా చేసి,మక్త గ్రామానికి చెందిన మరో నాయకున్ని అడ్డం పెట్టుకొని పెద్ద రేకుల రూమ్ కట్టి,చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాడు.ఎక్కడ కబ్జా జరిగినా వెంటనే చర్యలు తీసుకొనే అధికారులను డబ్బు కట్టలతో చర్యలు తీసుకోకుండా ఉన్నారు.కబ్జా దారులు నాయకుల అండదండలతో అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుకట్ట వేసి యదేచ్ఛగా కబ్జా స్థలం లో నిర్మాణం పూర్తి చేశారు.వరుస సెలవులు రావడం తో కూడా కబ్జా దారులకు కల్సివచ్చింది.వెంట వెంటనే నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసి పాత నిర్మాణాల్లో కలిపేసే ప్రయత్నం చేసి అధికారుల కళ్ళకు గంతలు కట్టారు

**.ఎక్కడ సుందరి కరణ ?** నగరం లోని చెరువులను సుందరీకరిస్తామని చెప్పి ఇటీవల ఓ సంస్థకు సుందరీ కరణ పనులు అప్పగించారు.ఇదే అధనుగా భావించిన కబ్జా దారులు తమ అక్రమ నిర్మాణాన్ని సుందరీకారణ పేరుతో సుందరికరించుకున్నారు.సుందరి కరణ పేరుతో కబ్జాలను ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయం ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలుసనీ అందరిని డబ్బులతో మ్యానేజ్ చేసి,అందరికి వాటాలు ఇచ్చి కబ్జా చేశారనీ,ఈ విషయం లో అన్ని శాఖల అధికారులు తమకే అనుకూలంగా ఉన్నారని సదరు కబ్జా దారులు చెప్పుకోవడంలో అర్థం ఏంటో వారికే తెలియాలని పేర్కొన్నారు.అన్ని శాఖల అధికారులు కల్సి కబ్జా స్థలాన్ని కాపాడాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు

**.పత్తా లేని హైడ్రా...** చెరువులను కుంటలను కాపాడుతామని కొన్నాళ్ళు హడావిడి చేసి ఇప్పుడు సైలెంట్ అయ్యారు.నీటి వనరులు పెంచడం కోసం ఏర్పాటైన హైడ్రా ఎక్కడా అని ఇరిగేషన్ అధికారులు చెరువును కాపాడడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం లో ఆంతర్యం ఏమిటనీ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.అధికారులకు తెలిసే జరుగుతుందనీ,అందుకే హైడ్రా అధికారులు పత్తా లేకుండా పోయారనీ వారు ఆరోపిస్తున్నారు.కాపాడాల్సిన అధికారులే చెరువులు,కుంటలను కబ్జా దారుల నుండి కాపాడాల్సింది, పోయి ఏమి తెలియనట్లు చూసి చూడనట్లు వదిలేశారు.చెరువును సుందరికరించాల్సింది పోయి కబ్జా దారులను వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా స్థలాన్ని కాపాడి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

# హైదరాబాద్

# మల్కాజిగిరి లో పేదలకు సన్న బియ్యం పంపిణీ

**ముఖ్య అతిథిగా హాజరైన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత**



**మల్కాజిగిరి : ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ 141 డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య చైర్మన్ సుజాత, బి బ్లాక్ ప్రెసిడెంట్ తుమ్మట్ల వెంకటేశ్ యాదవ్, బీ కే శ్రీనివాస, వాణీ నగర్ విజయ వినాయక దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సిరిగిరి రాజు, గౌతమ్ నగర్ 141 డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, డివిజన్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉగాది వసంతోత్సవాల ముగింపులో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో ఉగాది వసంతోత్సవాలు ముగింపు ఉత్సవాల సందర్భంగా మంగళవారం కూచిపూడి మరియు కథక్ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.నాట్యవేద కళాక్షేత్రం పరంజ్యోతి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో శ్రీ విఘ్న రాజాం భజే,అయిగిరినందిని,మూషిక వాహన,గోవర్ధన గిరిధారి, వెడెలెరా వయ్యారాలు,అదిగో అల్లదిగో,జతిస్వరం,రామచంద్రయ్య,శివాష్టకం అంశాలను శివాని నిహారిక,హరిణి ,అభిరాం,నైనా,చిన్మయి, ఆశ్రిత,సహస్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.శ్రీవల్లి రావు శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేశా వందన,గురు వందన,శివ వందన,తుమ్మేటి,తరణ అంశాలను శివరాజ్,అక్షిత,రేఖ, హాసిని,శ్రీవల్లి,యుతిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సన్న బియ్యం చౌక ధరల దుకాణం వద్ద పంపిణీ చేసిన డిసిసి అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు

**కామారెడ్డి, ఏప్రిల్ 1 (వార్తాప్రభ):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వ చౌకధరల దుకాణం వద్ద పంపిణీ చేసిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అశోక్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చందు, నర్సింగ్,బట్టు లక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేతల హౌస్ అరెస్ట్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించేందుకు పాటుపడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకోవడం,యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకించడం కోసం బయలుదేరిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, బీజేవైయం నాయకులు,ప్రజా ప్రతినిధులకు సంఘీభావం తెలిపేందుకు ప్రయత్నించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని ప్రభుత్వం గోపనపల్లిలో వారి నివాసాల్లో ప్రభుత్వం హౌస్ అరెస్టు దురదృష్టకరమైన చర్య.ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకం ప్రయత్నాలను అడ్డుకున్న విద్యార్థులను ఉగాది పండగ రోజున అక్రమంగా నిర్బంధించడం కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దం పడుతున్నది. ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం బట్టబయలైంది. అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నది.వందల బుల్డోజర్లను,హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను,జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడు తున్నదో చెప్పాలి.గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగి ఒక కాంక్రీట్ జంగిల్‌గా మారింది.భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే.ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అడుగుతున్నారు.2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది తెలిపారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది.కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది తెలిపారు.రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం,అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు.ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు.ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు. 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.అడ్డమొచ్చిన విద్యార్థులను,ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది.ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా.విద్యార్థులకు మా పార్టీ తరఫున భరోసా ఇచ్చాము.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి,వరప్రసాద్,మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్,సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్,మహేష్,అభిషేక్,సాయి మురళి,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## జూనియర్ ఎన్టీఆర్ టీడీపీకి వెరీ నియర్ !

తెలుగుదేశం పార్టీలో కొత్త తరం వస్తోంది. సరికొత్త శకంలోకి అడుగుపెడుతోంది. తెలుగుదేశం పార్టీ ఇటీవలనే 43వ వసంతంలోకి అడుగుపెట్టింది. అర్ధ శతాబ్దం చరిత్రకు అతి దగ్గరలో ఉంది ఒక రాజకీయ పార్టీ ఇన్నేళ్ళ పాటు మనుగడ సాగించడం అధికారాన్ని అనేక దఫాలుగా అందుకోవడం అన్నది సాధారణ విషయం అయితే కాదు. తెలుగుదేశం పార్టీ లాంటి వాటికే అది సాధ్యం.ఇదిలా ఉంటే తెలుగుదేశం పార్టీ ఇపుడు నారా చంద్రబాబు నాయకత్వంలో ఉంది. ఆయన తన తరువాత మెల్లగా తనయుడు నారా లోకేష్ ని ప్రమోట్ చేస్తున్నారు. తనయుడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో పట్టుని లోకేష్ ఇప్పటికే సాధించారు. పైగా తనను తాను రుజువు చేసుకున్నారు. ఆయన యువగళం పేరుతో ఎన్నికల ముందు చేసిన పాదయాత్ర కూడా టీడీపీ విజయానికి ఎంతగానో దోహదపడింది అని చెప్పాలి.ఇక ప్రభుత్వంలో కూడా తనకు అప్పగించిన శాఖలను సమర్ధంగా లోకేష్ నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన తండ్రి మాదిరిగానే అన్ని పార్టీలతోనూ అందరి నేతలతోనూ మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే తెలుగుదేశం పార్టీలో నందమూరి వారి సంగతి ఏమిటి అన్న చర్చ ఉండనే ఉంది. నందమూరి తారక రామారావు పెట్టిన పార్టీ కాబట్టి ఆ వారసులను కూడా ఈ పార్టీలో ఉండాలని అంతా కోరుకుంటారు.ఇక ఎన్టీఆర్ కుటుంబం నుంచి గతంలో హరికృష్ణ టీడీపీలో కీలకంగా వ్యవహరించారు. ఆయన ఎమ్మెల్యేగా మంత్రిగా ఎంపీగా పొలిట్ బ్యూరో మెంబర్ గా కూడా పనిచేశారు. దాని కంటే ముందు తెలుగు యువత అధ్యక్షుడిగా చాలా కాలం పనిచేశారు. అలా అన్న గారి వారసులలో హరికృష్ణకు టీడీపీతో అనుబంధం మెండు. ఆయన తర్వాత సినీ హీరో నందమూరి బాలకృష్ణ టీడీపీలో క్రియాశీలంగా కొనసాగుతున్నారు.ఆయన 2014లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే అయినప్పటికీ తండ్రి పార్టీ పెట్టిన మొదటి నుంచి ఆ పార్టీ విజయం కోసం తన వంతుగా ప్రచారం చేస్తూ వస్తున్నారు. టీడీపీ ప్రతీ రాజకీయ దశలోనూ బాలక్రిష్ణ కనిపిస్తారు. ఇక ఆయన హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా హిందూపురం నుంచి ఉన్నారు. ఆయనకు మంత్రి పదవి రాలేదని అభిమానులు అంటారు కానీ ఆయన కోరుకుంటే అదేమంత పెద్ద విషయం కాదని అనేవారూ ఉన్నారు ఆయన సినిమాల్లో ఇంకా తన ఇన్నింగ్స్ ని కొనసాగిస్తున్నారు కాబట్టే మంత్రి పదవి వైపు పూర్తి స్థాయిలో చూడటం లేదని అంటున్నారు.వచ్చే ఎన్నికల నాటికి బాలయ్య ఏడు పదులకు చేరువ అవుతారు. బహుశా ఆయన మరోసారి పోటీ చేసి మంత్రి పదవి కానీ ఇంకా కీలకమైన పదవులు కానీ చేపట్టే అవకాశాలు తోసిపుచ్చలేమని అంటారు. ఇక మూడవ తరంలో ఉన్నది జూనియర్ ఎన్టీఆర్ కళ్యాణ్ రామ్. ఈ ఇద్దరూ వెండి తెర మీద హీరోలుగా రాణిస్తున్నారు. జూనియర్ అయితే అంతర్జాతీయంగా తన సత్తాను చాటుకుంటున్నారు. ఆయన సినీ కెరీర్ ఇపుడు ఉజ్వలంగా సాగుతోంది. కచ్చితంగా మరో ఇరవై ఏళ్ళకు పైగా ఆయన ఇదే దూకుడుని కొనసాగిస్తారు అని వేరేగా చెప్పనక్కరలేదు.కళ్యాణ్ రామ్ అయితే హీరోగా తనను తాను ప్రూవ్ చేసుకుని ముందుకు సాగుతున్నారు ఇక నరసారావుపేట టూర్ లో కళ్యాణ్ రామ్ టీడీపీ జెండా పట్టారని అది పెద్ద వార్తగా చేశారు. నిజానికి టీడీపీకి జూనియర్ ఆయన బ్రదర్ ఎపుడూ దూరంగా లేరని అంటున్నారు. సినీ రంగం సున్నితమైనది అందుకే రాజకీయాల ప్రస్తావన లేకుండా కొంత జాగ్రత్త పడడం తప్ప పార్టీకి తాము దూరమని ఎపుడూ ఈ బ్రదర్స్ చెప్పలేదని అంటారు.ఇక చూస్తే కనుక జూనియర్ ఎన్టీఆర్ టీడీపీలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పార్టీ జెండా పట్టుకోవాలని కోరుకునే తమ్ముళ్ళ కో కొల్లలు. టీడీపీలో చూస్తే నారా లోకేష్ కూడా ఏమీ ఎవరినీ వదులుకోవడం కానీ కాదనుకోవడం కానీ చేసే వారు కాదని ఆయన చర్యలను బట్టి అర్థం అవుతోంది. ఎన్ని చెప్పుకున్నా నారా నందమూరి కుటుంబాలు టీడీపీకి రెండు కళ్ళు అని అంతా అంటారు.తెలుగుదేశం పార్టీకి వారసులు ఎవరు అన్నది ఎపుడూ ప్రశ్న కానే కాదని కూడా అంటారు. అవన్నీ మీడియాలో వస్తున్న వార్తలు మాత్రమే అని చెబుతారు. తెలుగుదేశం పార్టీకి తిరుగులేని సినీ ఆకర్షణ ఉందని దానిని పుష్కలంగా వాడుకోవాలని సూచించే వారూ ఉన్నారు వేరే ఇతర హీరోల మీద ఆధారపడటం కంటే ఇది ఉత్తమమం అన్నది తమ్ముళ్ల మాట. మరి ఈ రోజున కళ్యాణ్ రామ్ టీడీపీ జెండా పట్టి ఒక అనుమానాన్ని నివృత్తి చేశారు.

# విలువైనవి సూక్తులు



మహనీయుల సూక్తులు
దిద్దుతాయి బుద్ధులు
తప్పులను సరిచేసి
బాగు చేయు బ్రతుకులు
నేర్పుతాయి విలువలు
తెచ్చునోయి ఘనతలు
వెన్నెలై వర్షించి
మురిపించును మనసులు
పంచిపెట్టు మంచిని
చేయు మహా మనిషిని
విలువైనవి సూక్తులు
జీవితాన వెలుగులు
పసిడి వంటి సూక్తులు

బోధించును నీతులు
ఆలకిస్తే గనుక
అండ నిలుచు మిత్రులు
భవితకవే త్రోవలు
విజ్ఞానపు తోటలు
జీవితాభివృద్ధికిజి
దారిచూపు గురువులు
ఎన్నెన్నో సూక్తులు
శ్రాన్తినిచ్చు గుళికలు
అనునిత్యము వినాలి
మంచి అందు కనాలి

-గద్వాల సోమన్న,

# హెల్మెట్ ఉందనే ధీమాతో ట్రాఫిక్ పోలీసులను నమ్మకండి

**● జరిమానాలు విధించడంలేదనే ధీమా ధోరణి విడనాడండి ● ట్రాఫిక్ నిబంధనలు మాత్రం తప్పనిసరిగా పాటించండి**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేని వాహనాలు చోదకులు జరిమానాలకు తాత్కాలిక విరామం ఇచ్చారని వాహనాలు చోదకులు వూపిరి పీల్చుకున్నారు. కానీ హెల్మెట్ ఉన్న వారు ట్రాఫిక్ పోలీసులు తమనేమీ చేయరులే అనే ధీమాతో వాహనాలు ముందుకు దూకించినా పోలీసులు వాళ్లను సైతం వదలడంలేదు. వాహనాలు నడిపేవారి హెల్మెట్ ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోకూడదనే ఆలోచన లేనివారు చేదు అనుభవాన్ని వాహన చోదకులు చవిచూస్తున్నారు. గత నెల మొదటి వారంలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించడానికి తాత్కాలిక విరామం ఇచ్చారు. అప్పటి నుండి వాహన చోదకులను ట్రాఫిక్ పోలీసుల వేట (""వేధింపులు వాహన చోదకులు దృష్టిలో"") ఎప్పుడు తప్పుతాయో..పోలీసులు మాత్రం మరో కోణంలో వాహన చోదకులను అపి ట్రాఫిక్ నిబంధనలు, వాహనాలు యజమానులు వద్ద ఉండాల్సిన ఖచ్చితమైన రికార్డులను తనిఖీలు చేస్తున్నారు. వాహనాలు సి బుక్, ఇన్సష్యరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, వాహన యజమాని డ్రైవింగ్ లైసెన్స్, తదితరాలు ట్రాఫిక్ పోలీసులకు చూపించాల్సిందే..అలాగే గతంలో సదరు వాహనాలు పై పెండింగ్ లో ఉన్న చలానాలు రుసుం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. నగరంలో పోలీసుల నిఘా నేత్రాలు (సీ సీ కెమెరాలు ) నుండి తప్పుకోలేరు తస్మాత్ జాగ్రత్త.... ట్రాఫిక్ సిగ్నెల్స్ గమనించ కుండా వాహనాలు ముందుకు దూకించినా ట్రాఫిక్ పోలీసులు జరిమానాల నుండి తప్పుకోలేరు. అలాంటి వారికి పెండింగ్ లో ఉన్న జరిమానాలు ఇప్పుడు విధిస్తున్నారు. అందుకే ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ పోలీసులు వాహన చోదకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అస్తవ్యస్తంగా మచిలీపట్నం నగర శానిటేషన్

## విధులను మామా అనిపిస్తున్న వర్కర్లు





**మచిలిపట్నం ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం 10వ డివిజన్ సుకర్లాబాద్ ప్రాంతంలో శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉంది. అక్కడక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. సచివాలయం పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న 11 మంది శానిటేషన్ వర్కర్లు ఉన్న కనీసం కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం లేదు. డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించకుండా శానిటేషన్ వర్కర్లు విధులు మామా అనిపిస్తున్నారని తెలుస్తోంది.ఎస్పీ కార్యాలయం వెనుక ఉన్న మెయిన్ డ్రైనేజీ చెత్తతో పూడుకుపోతున్న శానిటేషన్ వర్కర్లు చూస్తూ ఉండిపోతున్నారే తప్ప దానిని తొలగించడం లేదు. అలానే మసీదు పక్కన ఉన్న చిన్న డ్రైనేజీలు, దిశ పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న మెయిన్ డ్రైనేజీ లలో చెత్త పేరుకుపోయి డ్రైనేజీ మురుగు పారటానికి ఆటంకంగా అడ్డుపడుతున్న వాటిని తొలగించడం లేదు. డ్రైనేజీ పై పిచ్చి మొక్కలను సైతం తొలగించడం లేదు. సచివాలయం లోని 11 మంది శానిటేషన్ వర్కర్లు ఉదయం, సాయంత్రం విధులు నిర్వర్తిస్తున్నారు. శానిటేషన్ వర్కర్లతో ప్రతిరోజు రోడ్లు పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించడం, డ్రైనేజీ పూడికలు తీయడం, ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించడం, రోడ్లపై ఉన్న చెత్తను తొలగించి, రోడ్డుకి ఇరువైపులా సున్నము చల్లడం, మురుగు ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లి పరిసర ప్రాంతాలను ఆహ్లాదంగా ఉంచడం వీరి ముఖ్య విధులు. అయితే ఈ విధులలో కొన్ని నిర్వర్తిస్తూ కొన్ని మమా అనిపిస్తున్నారని డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను చూస్తుంటే తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పదో డివిజన్ లో శానిటేషన్ ను పై ప్రత్యేక దృష్టి పెట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఎనికేపాడు దగ్గర బుడమేరు అండర్ టన్నెల్ ను విస్తరించాలి

## సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ" ఏలూరు కాలువ మీద బుడమేరు అండర్ టన్నెల్ ను పరిశీలించిన సాగునీటి సంఘాల సారధులు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా తూర్పు డెల్టా పరిధిలోని ఏలూరు కాలువ ఆయకట్టు బుడమేరు ప్రధాన డ్రెయిన్ వల్ల వరదలతో మునిగిపోకుండా కాపాడటానికి ఎనికేపాడు అండర్ టన్నెల్ ను విస్తరించాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో గత సెప్టంబరులో కురిసిన భారీ వరదలకు బుడమేరు ప్రధాన డ్రెయిన్ ఉప్పొంగి విజయవాడ పట్టణంతో పాటు ఎనికేపాడు అండర్ టన్నెల్ దగ్గర నీరు కిందకు లాగక ఎగదట్టి ఏలూరు కాలువకు గండ్లుపడి ఎనికేపాడు ఆయకట్టులో 500 ఎకరాలు మొదటి పంట పూర్తిగా మునిగిపోయి చనిపోయిన నేపథ్యంలో అక్కడున్న రైతులు విధిలేని పరిస్థితిలో ఖరీఫ్ లో రైతులు వరి సాగు చేయగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి గత నెలలో తీసుకువెళ్ళి సాగునీరు కిందకు తీసుకురావటానికి సమన్వయం చేయమని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కు స్థానిక డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు కొసరాజు రాంబాబు, కొమ్మారెడ్డి రాజేష్ కు సూచించగా వారు సమన్వయం చేసుకుని ఈ 500 ఎకరాలకు సాగునీరును సకాలంలో తీసుకువచ్చి సాగుచేసిన వరిపంటను రక్షించటం జరిగింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం ఎనికేపాడు ఆయకట్టుదారుల కోరిక మేరకు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు కొసరాజు రాంబాబు (బుద్ధవరం), కొమ్మారెడ్డి రాజేష్ (కాకులపాడు), యార్లగడ్డ రవిబాబు (గుడివాడ), డ్రైనేజి అసిస్టెంట్ ఇంజనీరు కె.శ్రీనివాస మూర్తిలతో కలిసి క్షేత్రస్థాయిలో ఎనికేపాడు గ్రామంలోని బుడమేరు 36 వ కి.మీ. ఏలూరు కాలువ కింద వున్న అండర్ టన్నెల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఎనికేపాడు నుండి మాట్లాడుతూ బుడమేరు వరదలవల్ల ఏలూరు కాలువకు జరిగిన నష్టాన్ని అసెంబ్లీ వేదికగా గన్నవరం శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారని ఎనికేపాడు దగ్గర వున్న అండర్ టన్నెల్ బ్రిటీష్ కాలంలో 11 ఖానాలతో 4300 క్యుసెక్కులు వరదనీరు వెళ్ళటానికి నిర్మించారని, దీనిని 22 ఖానాలు విస్తరించి 15,000 క్యుసెక్కులు దిగువకు వరద నీరు వెళ్ళేలాగా చర్యలు తీసుకొనవలసిన అవసరం వుందని, 2014-19 లో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బుడమేరు డ్రైన్ ను వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు వరకు అభివృద్ధి చేయటానికి 506 కోట్లతో ఎస్టిమేట్ వేయటం జరిగిందని దీనిలో భాగంగా బుడమేరు ప్రధాన డ్రెయిన్ పూడిక తీయటం, కట్టలు బలపరచటం, ముస్తాబాద్ వద్ద వున్న రైల్వే లైన్ దగ్గర పాత కల్వర్టుల స్థానంలో కొత్త బ్రిడ్జ్ లు ఎనికేపాడు అండర్ టన్నెల్ విస్తరణ వుందని ఈ పథకాన్ని గత వై.సి.పి. ప్రభుత్వం పక్కన పెట్టమే కాకుండా విజయవాడ పట్టణంలో అప్పటి శాసనసభ్యుల ఆధ్వర్యంలో బుడమేరు కట్టలను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్లు వేశారని, దీని వలన ఇటీవల వచ్చిన వరదలకు విజయవాడ పట్టణం అతలాకుతలం అవటమే కాకుండా కృష్ణా తూర్పు డెల్టాలో ఏలూరు కాలువ కూడా విధ్వంసానికి గురైనదన్నారు. ఈ సందర్భంగా ఎనికేపాడులోని 500 ఎకరాల పంటను కాపాడినందుకు ఆయకట్టుదారులు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు, సాగునీటి సంఘాల సమాఖ్య నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనికేపాడు మాజీ సర్పంచ్ కోనేరు శివరామ కృష్ణారావు (పెదబాబు), ఏలూరు కాలువ ఆయకట్టు ప్రముఖులు గోగం వెంకట బాలకోటేశ్వరరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, గోగం శ్రీనివాసరావు, పటాపంచల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు సకాలంలో పెన్షన్ పంపిణీ





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం అధికారులు, సచివాలయం సిబ్బంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ 3 పరిధిలోని పుష్ప హొటల్ సెంటర్లో పెన్షన్ పంపిణీ చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి.వెంకటనారాయణ మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులందరికీ సకాలంలో పెన్షన్ పంపిణీ చేస్తున్నారని, అధికారులు, సచివాలయం సిబ్బంది తమ పరిధిలోగల పెన్షన్ దారులు అందరికీ శనివారం ఉదయం నుండి ఫంక్షన్ పంపిణీ చేస్తున్నారని. శనివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,370 పెన్షన్ లకు 19,357, సర్కిల్ 2 పరిధిలో ఉన్న 25,666 గాను 24,365 సర్కిల్ 3 పరిధిలో ఉన్న 20,363 గాను 19,251 పెన్షన్లు పంపిణీ చేశారని, మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసి పింఛన్ లబ్ధిదారులకు సత్వరమే అందిస్తారని తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు

## సంతాపం తెలిపిన తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఫైజర్ పేట సంఘ కమిటీ సభ్యులు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు అని సంఘకాపరి రెవ కొమ్ము నిక్సన్ ఆంధ్రూస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం పై అనేక అనుమానాలు ఉన్నాయనిప్రభుత్వం సత్వరమే న్యాయం పరమైన విచారణ పూర్తిచేసినిజానిజాలను వెలుగులోకితీసుకు రావాలనిఆయనకోరారు .సెక్రెటరీముళ్లపాటిరాజ్ మాట్లాడుతూ ప్రవీణ్ సమాజానికె కాకుండా దళిత బహుజన వర్గాలకు,నిరుపేదలకుఅనేకమైనటువంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అటువంటి వ్యక్తి మరణము క్రైస్తవ సమాజానికి తీరనిలోటుఅన్నారు. చైర్మన్ కే సాల్మన్, ట్రజరర్ వి సువర్ణరాజు, జాయింట్ సెక్రటరీ జె జోషి, జాయింట్ ట్రజరర్ ఈ దేవరాజ, కమిటీ పెద్దలు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# కొరగంజి శేఖర్ బాబుకు ఘన నివాళి





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద ప్రజల అభ్యున్నతి కోసం కొరగంజి శేఖర్ బాబు తన జీవితాంతం వరకు కృషి చేశారని కొరగంజి ట్రస్ట్ నాయకులు కొరగంజి చక్రవర్తి అన్నారు. మంగళవారం కొరగంజి శేఖర్ బాబు వర్ధంతి సందర్భంగా వస్తున్నత వద్ద ఉన్న శేఖర్ బాబు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు వస్త్రాలు, మజ్జిగను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చక్రవర్తి మాట్లాడుతూ శేఖర్ బాబు జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. రానున్న రోజుల్లో తమ కొరగంజి ట్రస్ట్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే యోచన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, దత్తు, హర్ష ,ప్రదీప్ ,శ్రీరామ్, హేమంత్ తదితరులు పాల్గొని శేఖర్ బాబుకు నివాళులర్పించడం జరిగింది.

# విద్యుత్ ఘాతుకానికి ఓ వ్యక్తి మృతి



**మచిలిపట్నం ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)**బందరు మండలం పెద్ద పట్నం గ్రామం రొయ్యలు చెరువు పై ఎలక్ట్రికల్ షాక్ తో ఓ వ్యక్తి మరణించాడు. మృతుడు కానూరు గ్రామం శివారు వన్నారు ప్రాంతానికి చెందిన చిటికి నేటి నాగబాబుగా (32)గుర్తించారు. నాగబాబు మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒక్కసారిగా మున్నూరు గ్రామం విషాదంగా మారింది. రోజు కూలి పనులు చేసుకునీ జీవనం సాగించే ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. మచిలీపట్నం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శవాగారానికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆండ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి ఏప్రిల్ 01 (వార్త ప్రభ)**సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ ద్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీ ని వా స రా వు అన్నారు.కలిదిండి మండలం, మట్టగుంట గ్రామంలో నూతనంగా మంజూరైన,వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొని శ్రీనివాస రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం కూటమి ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధాప్య. వితంతు పింఛన్లను 4000 రూపాయలు కు పెంచి వికలాంగులకు 6000రూపాయలు చేసిందని అలాగే గతంలోనెలలో పెన్షన్ తీసుకోకపోతే ఆ నెలలో సొమ్ము రద్దయ్యేదని కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు నెలలు తీసుకోకపోయినా మూడో నెలలో తీసుకునే వెసులుబాటు కల్పించిందని,పింఛన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు పెన్షన్ రావడానికి నెలల తరబడి నిరీక్షించవలసి వచ్చేదని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల భర్త చనిపోయిన తర్వాత నెల నుండే భార్యకు పింఛన్ వచ్చే విధంగా ఏర్పాటు చేశారనితెలిపారు.కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల పింఛన్దారులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం,అండ్రాజు దుర్గారావు,కోపనాతి వెంకటేశ్వరరావు,ఒడుగు గణపతి,కోకా తాతయ్య, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు,పంచాయితీ కార్యదర్శి గంగా శంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్, ఫిషరీస్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత సీపీఐ నేత కొరగంజి శేఖర్ బాబు చిరస్మరణీయుడు

## సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

### కొరగంజి 19వ వర్ధంతి నగరంలో పలుచోట్ల ఘనంగా నివాళులు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన కొరగంజి శేఖర్ బాబు చిరస్మరణీయుడని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కొనియాడారు.సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలోనగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు అధ్యక్షతన లెనిన్ భవన్ వద్దకొరగంజి శేఖర్ బాబు 19వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా శేఖర్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కొరగంజి శేఖర్ బాబు కమ్యూనిస్టు సిద్ధాంతాలపట్ల ఆకర్షితులై,తమ్మిన పోతరాజు సీపీఐ నగర కార్యదర్శిగా ఉన్న సమయంలో యువజన విద్యార్థి కార్యకర్తగా ఉంటూ అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని,ప్రజా సంఘాలను స్థాపించారని,ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులుగా ఎదిగారని తెలిపారు.పాతబస్తీలో నిత్యం ప్రజలతో ఉంటూ.. కుటుంబ సభ్యులలో ఒకరిగా అన్ని సందర్భాలలో తోడుండేవారని, అందుకే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. 2006లో ప్రమాదవశాత్తు మరణించటం నగర కమ్యూనిస్టు పార్టీకి,కార్మిక వర్గానికి తీరని నష్టమన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక హక్కులు హరిస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసిందని,కార్మిక ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ఈ సమయంలో శేఖర్ బాబు లేని లోటు కనపడుతుందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో విజయవాడ నగరంలో భవానిపురం, విద్యాధరపురం,నవోదయ నాట్యమండలి,పటమట,పలు ప్రాంతాలలో శేఖర్ బాబు 19వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు కార్మికులు ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక ప్రయోజనాలు కాపాడేందుకు ఉద్యమించటం ద్వారానే శేఖర్ బాబుకు నిజమైన నివాళులని,వీరి ఆశయాలను కొనసాగించేందుకు మనమంతా పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ బాబు సతీమణి మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు కొరగంజి దుర్గాంబ, కార్యదర్శి వర్గ సభ్యులు కె వి భాస్కరరావు,మూలి సాంబ శివ రావు,తాడి పైడియ్య,పంచదార్ల దుర్గాంబ,కొట్టు రమణరావు, కార్యవర్గ సభ్యులు,మాజీ కార్పొరేటర్ డీవీ రమణ బాబు,సంగుల పేరయ్య,తూనం వీరయ్య,చిపుళ్ళ సత్యన్నారాయణ,కంచర్లనాగేశ్వరరావు,సింగరాజు సాంబశివరావు ,దోనెపూడి సూరిబాబు,ముఠాకార్మిక సంఘం నగర కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు,నగర నాయకులు శ్రీరామ మూర్తి, సిహెచ్ ఎల్ వి మారుతి,ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం సాయి కుమార్,డివిజన్ కార్యదర్శులు పడాల కనకారావు, ఎస్ కె ఆలి,ఎస్ కె.కరోతి వెంకటేశ్వరరావు,బెవర శ్రీనివాసరావు,గాడు దుర్గారావు, మోకా దుర్గారావు,పిట్ట అప్పారావు,అప్సర్,టి.పూర్ణయ్య, మురిగేషన్ రాము,విజయ్, మహిళా సమాఖ్య నగర నాయకులు అండిమాని నాగమణి, చింతాడ పార్వతీ,ఆర్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

**38 వ డివిజన్ ఆధ్వర్యంలో** కుమ్మరిపాలెం సెంటర్ లో శేఖర్ బాబు భవన్ వద్ద నగర కార్యవర్గ సభ్యులు కంచర్ల నాగేశ్వరరావు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కోటా రాంబాబు,షేక్ షంషుద్దీన్, నడకుదుటి వెంకటేశ్వరరావు,ఆర్ రమణ,శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

**ది క్లాత్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో**కాళేశ్వరం మార్కెట్ వస్త్రలత వద్ద ది క్లాత్ ముఠా ముఠా వర్కర్స్ ( ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు చీపుర్ల సత్యనారాయణ అధ్యక్షతన కొరగంజి శేఖర్ బాబు వర్ధంతి జరిగింది.ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పిల్లా రాము,కొండపు చిన్న, సీరం నగేష్,తొత్తడి రామారావు,పైలా దుర్గాప్రసాద్,కుటుంబ సభ్యులు కొరగంజి ఇంద్రనాథ్, కొరగంజి భాస్కరరావు,కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**53వ డివిజన్ నవోదయ నాట్యమండలి ఆధ్వర్యంలో** నవోదయ నాట్యమండలి కార్యాలయం వద్ద నగర కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కోటేశ్వరరావు,మాజీ కార్పొరేటర్ కొరగంజి దుర్గాంబ శేఖర్ బాబు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు,నక్క వీరభద్రరావు లతో పాటు నగర పార్టీ నాయకులు,స్థానిక నాయకులు రాయన గురునాథం,పొట్లూరు చిన్న,కొట్టు విజయలక్ష్మి,బంక అప్పారావు,పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం స్కూల్ పిల్లలకు పుస్తకాలు,పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

**9వ డివిజన్ ఆధ్వర్యంలో** పటమట లంక వద్ద సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు శేఖర్ బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు దోనేపూడి సూరిబాబు, డివిజన్ కార్యదర్శి లంక ప్రసాద్, సైకం రాము,అన్నే జగన్నాథ రావు, బొమ్మిడి రవి, నడకుదుటి వెంకటరాజు,పోనమల కనకారావు, చావాకుల సాయి,తిరుమనీ శివకృష్ణ, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**: కైకలూరు ఏప్రిల్ 01 (వార్తా ప్రభ)** ఈరోజు ఏలూరుజిల్లా,కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం,వింజరం మరియు శ్యామలాంబపురం గ్రామాలలో నరేగా నిధులు ద్వారా మంజూరైనా సీసీ రోడ్లను కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, కైకలూరు నియోజకవర్గం అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు,మరియు ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో ఎన్ఎంసీ ప్రకారం ఏపీఎంసీ నిబంధనలు పాటించాలి

- పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలి
- సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి.. సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి
- నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులకు అభినందనలు
- సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి



**విజయవాడ ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** వైద్యో నారాయణో హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ జి. సుజాత, డాక్టర్ కె. వెంకట సుబ్బనాయుడు, డాక్టర్ డి. శ్రీహరి, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావు బాబు, డాక్టర్ సి. మల్లేశ్వరీ ల చేత మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. వైద్యులు తమ సర్టిఫికెట్లను ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలని, ఈ నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. దీంతో వైద్యుల పనితీరుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. విదేశాల్లో ఉన్న వైద్యుల విషయం లో కొంత సమస్య ఉన్నప్పటికీ వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. వైద్యులు నైతిక విలువలు పాటించాలని, అవసరం ఉన్నా లేకపోయినా యాంటిబయోటిక్స్ వాడించడం, టెస్ట్ లు పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదన్నారు. నేడు వైద్య వృత్తి వ్యాపారమైందన్న విమర్శలకు చెక్ పెట్టాలని కోరారు. పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. అయితే కొంత మంది రోగులు, వారి బంధువులు ఎక్కువ టెస్ట్ లు రాసి, ఎక్కువ మందులు రాసిన వారే మంచి వైద్యులన్న ఆలోచన లో ఉన్నారని, వారు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని, అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నార్మల్ డెలివరీలు జరిగేలా వైద్యం అందించాలన్నారు. ఏపీఎంసీలో మొత్తం 23 మంది సభ్యులు ఉంటారని, నలుగురు ఎక్స్ అఫిషియో మెంబర్లు, 13 ఎలక్టెడ్ మెంబర్లను ఎన్నుకోవాల్సి ఉందన్నారు. అలాగే మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక కూడా జరగాల్సి ఉందన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కాల్వకొల్లు వెంకట సుబ్బ నాయుడు, డాక్టర్ దుగ్గమాటి శ్రీహరిరావు, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావుబాబు, డాక్టర్ చుండూరి మల్లీశ్వరి లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, ఏపీఎంసీ రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మామయ్య ఆశయాలకు అనుగుణంగా నడచుకుంటా

- మచిలీపట్నం అభివృద్ధి చేసి వారి ఆశయాలను సాకారం చేస్తా
- నడకుదిటి నరసింహారావు నాలుగో వర్ధంది కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర భావోద్వేగం



**మచిలిపట్నం ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)**నడకుదిటి నరసింహారావు అనే బ్రాండ్ ఇమేజ్‌ను ఎన్ని తరాలైనా మచిలీపట్నం ప్రజలు మరచిపోలేరని, వారి ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు గారి నాలుగో వర్ధంతి సందర్భంగా మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభ నిర్వహించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావుగారితో కలిసి నరసింహారావు గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారితో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కరోనా బారిన పడినప్పటికీ ఆయనలో ఉన్న ధైర్యం చూసి మాకే ఆశ్చర్యం కలిగిందని, తిరిగి ఆరోగ్యంగా ఇంటికి వస్తారని నమ్మినప్పటికీ తిరిగి రాని లోకాలకు చేరుకున్నారు. రాజకీయాల్లో నడకుదిటి నరసింహారావు అంటే ఆజాత శత్రువు అన్నారు. వ్యాపార రంగంలో ఎదిగిన క్రమం ఎందరికో ఆదర్శప్రాయం అన్నారు. అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా, అర్బన్ బ్యాంకు ప్రెసిడెంట్‌గా చేసిన సేవలు ఛిరస్మరణీయం. రాజకీయాల్లో అడుగు పెట్టిన కొత్తలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నప్పటికీ ధైర్యంగా నిలబడి మంత్రి వరకు ఎదిగారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం శ్రమించారు. తెలుగుదేశం పార్టీకి మచిలీపట్నం నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చారు. కుటుంబ సభ్యులను చంపిన వారికి కూడా క్షమాభిక్ష ప్రసాదించిన మానవతా మూర్తి నడకుదిటి నరసింహారావు అన్నారు. రాజకీయాల్లో వచ్చిన మార్పుల్ని చూసి, అక్కడ ఇమడలేమని గుర్తించి సున్నితంగా తప్పుకున్నారు. అనంతరం నాకు సీటు ఇవ్వాలని సూచించారు. నా గెలుపు వెనుక నిలబడ్డారు. రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ ఆయనపై వైసీపీ నాయకులు అనేక రకాలైన దుష్ప్రచారాలకు తెగబడ్డారు. ఎన్ని రకాలైన విమర్శలు చేసినా ప్రజలు నడకుదిటి నరసింహారావు అనే బ్రాండ్‌ని మరచిపోరని, నియోజకవర్గానికి వారు అందించిన సేవల్ని సదాస్మరించుకుంటా రన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ఆయన తెగువ శ్రమ నాకు ఎప్పటికీ ఆదర్శమన్నారు. వార ఆశయాల సాధన కోసం, నియోజకవర్గానికి కొత్త రూపు సంతరించేందుకు అలు పెరుగక శ్రమించి నడకుదిటి నరసింహారావు గారికి అసలైన నివాళి అర్పిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# ఆక్రమణ తొలగింపులో ఉద్రిక్తత

### బాధితులు , నగరపాలక సంస్థ అధికారుల మధ్య వాగ్వాదం





**మచిలిపట్నం ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం కాలే ఖాన్ పేట మురుగు కాల్వ పక్కన ఉన్న ఆక్రమణ కట్టడాలు తొలగించడానికి కార్పొరేషన్ అధికారులకు నగరపాలక కమిషనర్ బాపిరాజు ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణ తొలగిస్తున్నారని బాధితుల సానుభూతిపరులు, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. ఆక్రమణ తొలగింపులో కాస్తంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అధికారులు భారీ ఎత్తున పోలీసులను మోహరించారు. గతంలో బాధితులు తమ ఇళ్లను తొలిగించవద్దు అంటూ కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఆక్రమణ తొలగించవద్దు అని తమ వద్ద ఉన్న కోర్టు ఆర్డర్ను అధికారులకు చూపించారు. అయినా ఆక్రమణలు తొలగించడానికి అధికారులు పూనుకున్నారు.నగరపాలక సంస్థ అధికారులకు ఆక్రమణ బాధితుల మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఎటువంటి ప్రత్యామ్నాయం చూపించుకున్న ఆక్రమణ ఇళ్లను తొలగించడం పై బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు స్టే ఆర్డర్ ఉన్న ఆక్రమణలు తొలగిస్తే తమకు ఆత్మహత్య శరణ్యం అంటూ బాధితులు చేసేది ఏమీ లేక పెట్రోల్ బాటిల్ తో ఓ బాధిత మహిళ అధికారులను బెదిరింపులకు పాల్పడ్డారు. పోలీసులు ఆ మహిళ వద్ద ఉన్న పెట్రోల్ బాటిల్ ను లాక్కునీ ఉద్రిక్తతను సాధారణ పరిస్థితి తీసుకువచ్చారు. వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు) ఇతర వైసీపీ నాయకులు బాధితులకు మద్దతుగా నిలిచారు. నగరపాలక సంస్థ అధికారులు, పోలీసులు ,బాధితులు నడుమ కొంత సమయం హైడ్రామ కొనసాగింది. తమ ఇళ్ళను తొలగించ వద్దంటూ బాధితులు రోడ్డుపై బఠాయించి నిరసన చేశారు. నగరపాలక సంస్థ అధికారులతో సంప్రదింపులు జరిపారు. అనంతరం బాధితులకు కొంత గడువు ఇచ్చి, ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతే ఆక్రమణలు తొలగిస్తామంటూ అధికారులు మాట ఇవ్వటం గొడవ సద్దుమణిగింది.

# హెచ్.సి.యూ భూవేలాన్ని వ్యతిరేస్తూ బిజెపి నాయకుల ఆందోళన.

### పాపిరెడ్డి నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్ లు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 1(వార్తప్రభ):**తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న 400 ఎకరాలు భూమి వేలంపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని భారతీయ జనతా పార్టీ పాపిరెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు పతంగి బాలు యాదవ్ భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నారు ముందస్తు అరెస్ట్ అయిన సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్ ని బిజెపి విశ్వకర్మ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ కొంపోజు గోవర్ధన్ చారి ని ఆసి రెడ్డి భూపాల్ రెడ్డిని గంగుల రాజిరెడ్డిని పాశం శ్రీకాంత్ యాదవుని సుధాకర్ ని మహిళా నాయకులు సంధ్య ని అరుణ ని ముందస్తుగా ఉదయాన్నే అక్రమంగా అరెస్టు చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వము ప్రజల ఆస్తి అయినటువంటి భూములను వేలం వేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా విద్యార్థులు గత కొద్ది రోజులుగా నిరసనలు ర్యాలీలు చేస్తున్నా.వారిని అక్రమంగా అరెస్టు చేసి విద్యార్థులను నిర్బంధించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉచిత హామీలను నెరవేర్చడానికి ఇలా హెచ్ సి యు భూములను అమ్మేందుకు దిగజారిన రేవంత్ రెడ్డి పనితీరును తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు, ఇక రేవంత్ రెడ్డి విద్యార్థులపై చేసిన అహంకారపూరితంగా వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పి, హెచ్ సి యు భూముల అమ్మకాన్ని ఆపాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మునుముందు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేయడం జరిగింది ఇలాంటి అరెస్టులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలకు భయపడే ప్రసక్తే ఉండదని ఎన్ని అరెస్టులు చేసినా గాని ప్రజల ఆస్తులు కాపాడుతామని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది.

## 252 కోట్ల రూపాయల పన్ను వసూళ్లు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 252 కోట్ల రూపాయల పన్ను వసూళ్లు చేశామని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. 2024 - 25 సంవత్సరానికి గాను ఆస్తి పన్ను, నీటి చార్జీలు, డ్రైనేజ్ చార్జీలు మొత్తం కలిసి 252 కోట్లు వసూలు చేశామని మంగళవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ కమిషనర్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 20 శాతం పన్నులు అధికంగా వసూలు చేశామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను 160 కోట్లు, నీటి చార్జీలు 34 కోట్లు, డ్రైనేజీ చార్జీలు 15 కోట్లు వసూలు కాగా, 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను 189 కోట్లు, నీటి చార్జీలు 44 కోట్లు, డ్రైనేజీ చార్జీలు 19 కోట్లు, మొత్తం కలిపి 252 కోట్లు వసూలు అయ్యాయని ఇంచార్జ్ కమిషనర్ వెల్లడించారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

**సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం. ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం. పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.**

**నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి మార్చి 31తేదిన పదవీ విరమణ చేసిన ఐదుగురు పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి సరిత, పోలీస్ అధికారులతో కలిసి సత్కరించారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవీవిరమణ పొందిన వారి వివరాలు :ఎ.డి.సి.పి.టాస్క్ ఫోర్స్ ఏ శ్రీనివాసరావు, సబ్ఇన్స్పెక్టర్ గుణదల పోలీస్ స్టేషన్ అబ్దుల్ రఖీమ్ , సబ్ఇన్స్పెక్టర్ మూడవ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జె రంగయ్య, అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్సి.ఎస్.బి. వై ఎన్ మహంకాళరావు, .ఆర్. హెచ్. సి. సి. ఎ. ఆర్. ఎన్ శ్రీనివాసరావు లు పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత , ఎ. ఆర్. ఎ.సి.పి. డి. ప్రసాదరావు, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరావు , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**చేజర్ల ఏప్రిల్ 01 (వార్తాప్రభ)** పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షలు నేటితో ముగిసినవి. చేజర్ల మండలం నందు మొత్తం మూడు సెంటర్లలో 387 మంది విద్యార్థులు పరీక్ష రాయడం జరిగినది.ఈ పరీక్షలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలాగా సహకరించిన చీఫ్ సూపర్డెంట్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఇన్విజిలేటర్స్ పోలీస్ సిబ్బంది మరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారికి చేజర్ల మండల ద్వితీయ విద్యాశాఖ అధికారి డిసి మస్తానయ్య ధన్యవాదములు తెలియజేశారు.

## పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి శంకుస్థాపన



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** గుంటుపల్లి ఖాజీపేట, రామకృష్ణ నగర్ లో ఉపాధి హామీ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల కోసం నీటి తొట్టెల ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రాము కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో కుంటలు ఎండిపోతాయని, పశువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, ఎంపీడీవో సునీత శర్మ, ఈవోఆర్డీ మనోజ్, కొండపల్లి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ స్వాతి, గుంటుపల్లి ఎల్ఎస్ఏ పూర్ణిమ, పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం హక్కులను హరించింది వైసీపీ

● ముస్లింలకు అండగా నిలిచింది తెదేపా ● పీ4 పై వైసీపీ నేతలు విష ప్రచారం సిగ్గుచేటు ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ముస్లిం హక్కులను వైసీపీ ప్రభుత్వం హరించిందని ముస్లిం సమాజానికి మేలు అండగా నిలిచింది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనారిటీ సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశామని ఆయన తెలిపారు. 1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రంలో ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తించామని గుర్తుచేశారు. 2001లో హైదరాబాదులో హాజ్ భవనం నిర్మించామని ఆయన తెలిపారు. విజయవాడలో 2014లో హాజ్ హౌస్ ను ఏర్పాటుకు 23 కోట్లతో భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. 2019లో రాష్ట్రంలో 10లక్షల మందికి ముస్లింలకు రంజాన్ తోఫా పథకాన్ని ప్రవేశపెట్టి ముస్లిం సోదరులకు ఇచ్చామన్నారు కర్నూల్ లో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు 100 కోట్లు విడుదల చేశామన్నారు మైనారిటీల పిల్లలకు విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించేందుకు తమ ప్రభుత్వం విదేశీ విద్యా పథకాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా పీ4 విధానానికి శ్రీకారం చుట్టడం నిరుపేదలకు చంద్రబాబు ఇచ్చిన వరమని ఆయన తెలిపారు ఇలాంటి ఈ భిన్నమైన పథకాలు కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో చంద్రబాబు తనకు తానే సాటిగా నిలుస్తారని ఆయన కొనియాడారు. 1999లో రాష్ట్రములో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా చంద్రబాబు ఆయన ప్రకటించిన జన్మభూమి విజయవంతంగా సాగిందని 2014లో గ్రామాల దత్తత శ్రీకారం కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని ఆయన గుర్తుచేశారు. పీ4 పై వైసీపీ సైకో మూకలు చేసే విమర్శలను ఎవరు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. పీ4 పై వైసీపీ నేతలు విష ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు రాష్ట్రాన్ని దోచుకుని విదేశాల్లో దాచుకున్నారని, వైసీపీ ఆయంలో రాష్ట్ర సర్వనాశనం చేసి పేదల కడుపు కొట్టిన వైసీపీ నేతలు పీ4 గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని ఆయన అన్నారు. బంగారు కుటుంబ పేరు వినగానే వైసీపీ నేతలకు వణుకు ప్రారంభమైందని ఆయన అన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు. అమరావతి పోలవరం ప్రాజెక్టులపై వైసీపీ నేతలు పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం

## పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు ఏప్రిల్ 1(వార్తా ప్రభ)**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనిరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను ప్రజలకు అందించేందుకు నాంచారి మదూరు గ్రామంలో . ఈ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టానికి సరైన గౌరవం కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు సరైన లబ్ధిదారుల కుటుంబాలకు చేరేలా మన వంతు కృషి చేయాలన్నారు. అలాగే, పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు కావాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం పంపిణీ లో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పించన్ పంపిణీలో పాల్గొన్న ముప్పిడి నాగేశ్వరరెడ్డి,



**రెడ్డిగూడెం ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వ కూటమి అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి రఘువాపురం, రంగాపురం గ్రామాల్లో పాల్గొన్నారు. గ్రామ పెద్దలకు స్వయంగా పింఛన్ అందజేసి, ప్రభుత్వ సంక్షేమ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ, "ఈ పథకం వల్ల అనేక వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ప్రభుత్వ సహాయంతో మరింత ఆత్మస్థైర్యంగా జీవించగలుగుతున్నారు" అని అన్నారు. ప్రజలు పొందే ప్రయోజనాల గురించి వివరించిన ఆయన, "ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయడంలో మనందరి బాధ్యత ఉంది. ప్రజలకు అండగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

# నేటి నుంచి దీపం 2 రెండో విడత సిలెండర్ బుకింగ్ ప్రారంభమైంది

## పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ సచివాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నాంఏప్రిల్ 30తో ఈకేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాంప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామనికొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామన్నారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయి గత ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవుఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని అలాగేఇవాల్టి నుంచి దీపం 2 రెండో విడత సిలెండర్ బుకింగ్ ప్రారంభమైందికొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్టు చమురు కంపెనీలు తెలిపాయన్నారు. ఖరీఫ్ సీజన్ లో 35.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం రైతులకు రూ. 8279 కోట్ల రూపాయలను చెల్లించామన్నారు. 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు జరిగాయివాట్సప్ లోనూ ధాన్యం కొనుగోలు చేసేలా వెసులుబాటు కల్పించాంమొత్తం 16 వేల మంది రైతులు వాట్సప్ ద్వారా నే ధాన్యం విక్రయించారనిఏపీలోని పోర్టుల ద్వారా తెలంగాణా 1.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు చేసిందన్నారు. ఈ ఎగుమతులకు కేంద్రమే అనుమతి మంజూరు చేసింది జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం సరఫరా చేస్తాం5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నాంరబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందిరేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నాంపీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్ ను చేర్చాంగత ప్రభుత్వం రూ. 1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందనిఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణందీనిపై విచారణ జరుగుతోంది త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామన్నారు.

# సన్నబియ్యం పేదలకు వరం-ఎమ్మెల్యే కూనంనేని

## కార్పొరేషన్ తో ఈ ప్రాంతం అభివృద్ధి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం ప్రజలకు గొప్ప వరం అని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు మంగళవారం మండలంలోని నాయకులగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకన్ని రేషన్ షాప్ లో ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు 500 రూపాయలు బోనస్ అందించడం వలన సన్న బియ్యం ఎక్కువగా పండిస్తారు అన్నారు ప్రభుత్వం చేయవలసిన పనులు ఇంకా చేయాల్సి ఉందని ప్రజా సమస్యలపై ప్రజల కోసం మాట్లాడుతున్నామన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా సగటు 5000 రూపాయలు పోయిన కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా పరిశ్రమలు ఏర్పడతాయని భూమి విలువ పెరుగుతుందని ఉపాధి పెరుగుతుందని మెప్మా వల్ల పనులు దొరుకుతాయని అన్ని విధాల ప్రజలకు మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు సుజాతనగర్ లో రెవెన్యూ ఎంపీడీవో కార్యాలయాల అలానే ఉంటాయన్నారు దానితోపాటు మున్సిపల్ కార్యాలయం కూడా ఉంటుందన్నారు జూ పార్కు 250 ఎకరాలలో ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామన్నారు 500 కోట్ల రూపాయలతో అని శెట్టిపల్లి సర్వారం మంగపేట రామవరం పాల్వంచ మీదుగా రింగ్ రోడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు సుజాతనగర్ లో జూనియర్ కాలేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు డి ఎస్ ఓ రుక్మిణి దేవి తహసిల్దార్ గుడి చుట్లా శిరీష డిటి మహేష్ సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ సిపిఐ నాయకులు కుమారి కృష్ణ వీర్ల దుర్గాప్రసాద్ రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# పేదల అభ్యున్నతికి ముందు చూపు ఉన్న ఏకైక డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి.-ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి.



**కూకట్ పల్లి ఏప్రిల్ 1(వార్తప్రభ):**ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయినగర్ లోని ఒక రేషన్ షాపులో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సన్న బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. పేద ప్రజలు మార్కెట్లో సన్న బియ్యాన్ని కొనలేని పరిస్థితిని గమనించిన ప్రభుత్వం మహత్తరమైన ఆలోచన చేసి పేదలు కూడా సన్న బియ్యం ఎందుకు తినకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందు చూపు ఆలోచన రావడం ఎంతో అద్భుతమైన కార్యక్రమ మని అన్నారు. పేదల కోసం ముందు చూపు కలిగిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. ఏప్రిల్ 1న పేదలకు పండగ లాంటిదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డికి రేషన్ షాపు యజమాని వెంకటస్వామి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ దళిత నేత జెల్లా శివ,చింటు, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

## పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని భద్రాద్రి జిల్లా కేంద్రం 28వార్డులోని రేషన్ దుకాణంలో ఎమ్మెల్యే కూనంనేని ప్రారంభించగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.

# జిల్లాలో పేట్రేగిపోతున్న ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి..

## -వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఇసుక బంగారంలా మారిపోయిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. పేరుకే ఉచితమైనా.. స్టాక్ పాయింట్ నుంచి రవాణా ఛార్జీల పేరిట అధికమొత్తంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాదికి రూ. 3 వేల కోట్ల ఆదాయం ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చేదని.. కానీ ఈ ప్రభుత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేల నుంచి కిందిస్థాయి తెలుగుదేశం కార్యకర్తల వరకు ఇసుక ఒక ఆదాయ వనరుగా మారిపోయిందన్నారు. చట్టసభలలో ఉండే ప్రజాప్రతినిధులే ఇటువంటి అక్రమాలకు పాల్పడితే.. సామాన్యుల సొంతింటి కల నెరవేరేదెలా..? జిల్లాలో లక్ష మందికిపైగా భవననిర్మాణ రంగంపై ఆధారపడి పని చేస్తుండగా.. అనుబంధంగా రాడ్ బెండింగ్, సెంట్రింగ్, ప్లంబింగ్, పెయింటింగ్, ఫాల్స్ సీలింగ్, మార్బుల్స్, టైల్స్ వంటి 36 రకాల వృత్తుల వారు పని చేస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. గతంలో రూ. 4 వేలు, 5 వేలకే దొరికే ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు రూ. 20 వేలు పలుకుతోందని.. ప్రభుత్వ నేతల అడ్డగోలు దోపిడీ కారణంగా భవన నిర్మాణ రంగం సంక్షోభంలో పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, పెనమలూరు, ఉయ్యూరు, పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాలలో ఇసుక దోపిడీ అధికంగా జరుగుతోందన్నారు. యంత్రాలతో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ.. టన్నుల కొద్ది ఇసుకను ఏకంగా హైదరాబాద్ కు తరలిస్తున్నారని ఆరోపించారు. స్టాక్ పాయింట్ నుంచి మెయిన్ రోడ్డు వరకు చిన్న చిన్న వాహనాలు, ట్రాక్టర్ల ద్వారా.. అక్కడి నుంచి లారీల ద్వారా తెలంగాణకు తరలిస్తున్నారని చెప్పారు. తాజాగా తిరువూరు మీదుగా తెలంగాణ ప్రాంతానికి యథేచ్ఛగా రోజుకు 15 నుంచి 20 టిప్పర్ల ఇసుకను అనధికారికంగా తరలిస్తున్నట్లు పత్రికలలో కథనాలు వచ్చినా.. అధికారులు పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అక్కడ పట్టణ శివారులోని ఆంధ్ర-తెలంగాణ బోర్డర్ చెక్ పోస్టు వద్ద పోలీసు సిబ్బంది లేకపోవడం, గతంలో బైపాస్ రోడ్డులో ఉన్న ఆర్టీఏ చెక్ పోస్ట్ తొలగించడంతో.. అనధికార రవాణాకు అడ్డంకి లేకుండా పోయిందన్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. కలెక్టర్ల సమావేశంలో ఈ అంశంపై కనీస ప్రస్తావన రాకపోవడం శోచనీయమన్నారు.

**కొరవడిన డ్రోన్ల పర్యవేక్షణ:** టెక్నాలజీ ద్వారా డ్రోన్ల సాయంతో ఇసుక మాఫియాను అరికడతామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంటోందని మల్లాది విష్ణు అన్నారు. గతంలో రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా తరలించిన ఇసుకాసురులు ప్రస్తుతం పట్టపగలు కూడా నిర్భయంగా రవాణా చేస్తున్నారని మాట్లాడారు. అయినా నిఘా నేత్రాలు ఏం చేస్తున్నాయో తెలియని పరిస్థితి..? డ్రోన్ల ద్వారా పేకాట రాయుళ్లను పట్టుకోవడంపై చూపుతున్న శ్రద్ధ.. ఇసుక మాఫియాపై ఎందుకు చూపడం లేదని సూటిగా ప్రశ్నించారు. అలాగే రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ, పోలీసుల నిఘా కొరవడి టన్నుల కొద్దీ ఇసుక అక్రమంగా తెలంగాణకు తరలిపోతోందన్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై బలప్రయోగానికీ వెనుకాడటం లేదన్నారు. ఇటీవల జి.కొండూరు మండలం సీతారాంపురంలో ఇంటి ప్రహరీ నిర్మాణానికి ఇసుక కోసం బుడమేరు వాగు వద్దకు వెళ్లిన ఆకుల రామారావుపై మొండితోక గోపాలరావు అతని అనుచరులు కర్రలు, ఇటుకలతో విచక్షణారహితంగా దాడి చేసినట్లు గుర్తుచేశారు. అలాంటప్పుడు రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు ఏం చేస్తున్నట్లు..? కరోనా సమయంలో ఏపీ వాహనాలను తెలంగాణ సరిహద్దుల్లోకి కూడా అనుమతించలేదని.. అలాంటప్పుడు ఇసుక అక్రమ రవాణాకు అనుమతులు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. వారసత్వ సమస్య పేరుతో పైకి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నా.. కేబినెట్, సీఎల్పీ సమావేశాలు, టెలీ కాన్ఫరెన్స్ లు వింటుంటే ఎమ్మెల్యేల అడ్డగోలు దోపిడీ అర్థమైపోతోందని మల్లాది విష్ణు అన్నారు. దీనిపై గుర్రం గోవింద్ అనే వ్యక్తి ధైర్యంగా టెలీ కాన్ఫరెన్స్ లో ప్రశ్నిస్తే.. అతని లైన్ ను కట్ చేయడం చూశామన్నారు. కానీ జిల్లాలో భవన నిర్మాణ రంగంపై ఆధారపడిన లక్షలాది మంది గొంతులను మాత్రం నొక్కలేరని విష్ణు అన్నారు. జీవోలను సైతం ఉల్లంఘిస్తూ.. ఈ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు దోపిడీకి పాల్పడుతున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. కనుక ఇప్పటికైనా ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఒక హై పవర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం

● బిడ్డలని చూడాలనుకున్న తల్లిదండ్రుల కంట నీరు ● జైల్లో మూలాఖత్ కన్నా అద్వానంగా ఉన్నది ● గంటల తరబడి తల్లిదండ్రులు నిలుచున్న కనికరించని ప్రిన్సిపాల్ ● ప్రిన్సిపాల్ టీచర్లు మాత్రం ఉగాది సంబరాలు జరుపుకోవచ్చా ● విలేకరులు వివరణ కోరితే దురుసుగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ● ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ● మా కళ్ళ ముందే భోజనం ఆలస్యంగా పెడుతున్నారు ● తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏం జరుగుతుంది?






**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి)** పాల్వంచ,, మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉగాది రోజు తల్లిదండ్రులకు చేదు అనుభవం మిగిల్చింది. పండుగ రోజు బిడ్డలని కలుసుకోవాలని తల్లిదండ్రులు జిల్లాలు దాటి వస్తే కనీసం కనికరించని హాస్టల్ ప్రిన్సిపాల్ సిబ్బంది. ఎగ్జామ్స్ ఉన్నాయి అంటూ ఉగాది పండగ మాత్రం టీచర్లు వారి నివాసాలలో ఘనంగానే జరుపుకున్నారు. ఉగాది పండగ తెల్లారితే రంజాన్ పండుగ ఉండడంతో ఉగాది పచ్చడి తినిపించడం కొరకు బిడ్డలను చూసుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో అక్కడికి వచ్చారు కానీ వారికి చూసుకునే అవకాశం ఆ ప్రిన్సిపాల్ కల్పించకపోవడంతో వారికి ఉగాది పండగ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ప్రిన్సిపాల్ పై వస్తున్నప్పటికీ ఆమెనే కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటువంటి సంఘటనలు మీడియా దృష్టికి వచ్చినప్పుడు పిల్లలపై కక్షపూరితమైన మాటలతో వారిని వేధిస్తున్నారని మీ తల్లిదండ్రులు మా ప్రాణాలకు మిమ్ములను వదిలేసి వెళ్లారని అసభ్యంగా పిల్లలని వేధిస్తున్నారట టీచర్లు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుపోవడం వెనుక ఉన్నతాధికారులు హస్తముందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉగాది రోజు భోజనాలు కూడా వారికి ఆలస్యంగానే పెట్టారని బయట నుండి తల్లిదండ్రులు ఎంతో రోదిస్తున్న కనికరించకుండా ఎండలోనే నాలుగు గంటలు నిలుచున్న పరిస్థితి ఉగాది రోజు జరిగిన సంఘటన. హాస్టల్లో విద్యార్థినుల అన్నయ్యలు వస్తే మగవారిని అనుమతించాను అంటున్న ప్రిన్సిపాల్ వాళ్ళ అబ్బాయిని మాత్రం హాస్టల్లోనే ఉంచుకున్నారట మరి అక్కడ ఏం జరుగుతుందో తెలియాల్సిన అవసరం తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నతాధికారులకు ఉన్నది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతుండడంతో ప్రిన్సిపాల్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది ఇలాగే కొనసాగితే విద్యార్థులు భయపడి హాస్టల్లో పాఠశాలలు వదిలేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుల కొరకు ఎంతో వెచ్చిస్తున్న ఇటువంటి ప్రిన్సిపాల్ లతో ప్రభుత్వానికి సాంఘిక సంక్షేమ శాఖకు మాయనీ మచ్చగా ఈ సంఘటనలు మిగిలిపోతాయని పలువురు వపోతున్నారు. విలేకరులు వివరణ కోరితే దురుసుగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే అక్రమాలు అవినీతి వెలుగులోకి వస్తాయి స్థానికులు కూడా అంటున్నారు

## పరీక్షలు పూర్తయిన ఆనందంలో టెన్త్ క్లాస్ విద్యార్థులు.....





**మచిలీపట్నం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మచిలీపట్నంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో గత పది రోజుల నుంచి జరుగుతున్న పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షలు ఈరోజుతో ముగిసాయి.విద్యార్థులు పరీక్షలు పూర్తయిన సందర్భంగా ఆనందంగా కేరింతలు కొట్టుకుంటూ ఆనందంలో కాయితాలు ముక్కలు చించి ఎగరవేయటం మొదలు సందడి చేసుకుంటూ ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకుంటూ సందడి చేశారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకుని తదుపరి ఇంటర్మీడియట్ లాంటి ఉన్నత చదువులు చదవటానికి ఉత్సాహపడుతున్నారు. ఆరు పరీక్షలు చాలా బాగా రాసామని తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స చేయించుకుని అనంతరం ఆ బిల్స్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సులెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి అప్లై చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 18 లక్షల, 33 వేల, 556 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పెనుగంచిప్రోలు గ్రామంలో ఆర్కే ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ జెడ్ పీ టీ సి గజ్జి కృష్ణ మూర్తి, చుంచు రమేష్ బాబు,మండల స మై ఖ్య అధ్యక్షురా లు, కర్ల, కోటేశ్వరి, కొలిపాక, బ్రాహ్మం,నూతల పాటి, కృష్ణ,చింతా, వెంకటేశ్వరరావు, గింజుపల్లి, వెంకటేశ్వర్లు, జామ ఆనందరావు, కాకాని. శేషగిరి రావు,మరియు వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**నందిగామ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మంగళవారం అయ్యప్ప సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. గత 15 సంవత్సరాల నుండి వేసవిలో 100 రోజులు పాటు మెయిన్ రోడ్డులో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో బాటసారిలకు మజ్జిగ పంపిణీ చేయడం ఈ చలివేంద్రం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో మహంకాళి వెంకన్న గురుస్వామి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, ఏచూరి రామకృష్ణ, మహంకాళి కోటేశ్వరరావు, ఊటుకూరి వెంకట సత్యనారాయణ గుప్తా,చిలకల వేణు, మట్టపల్లి అనిల్, మురళి. రమణ,పారేపల్లి సాయి, కొప్పు నూకేశ్వరరావు, కొప్పు సాయి, చవట నాగేశ్వరరావు,తొర్లికొండ శ్రీనివాసరావు,చల్ల గాంధీ, పార్థ. చిన్నారి. బుల్లబ్బాయి తదితర అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తపై అక్రమ కేసు బనాయింపు

● బిజెపి జిల్లా నాయకులు ఆగ్రహం



**విస్సన్నపేట,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామపంచాయతీ పరిధిలో టిడిపి కార్యకర్త పంది వెంకటేశ్వరరావు అలియాస్ పకోడీ పై అక్రమ సారా కేసు బనాయించడంపై బీజేపీ జిల్లా నాయకులు నిగామాను సూరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకపోయిన తెల్ల కాగితంపై ఒక మహిళతో మూడు పేపర్లపై వేలిముద్ర వేయించుకొని అదే సమయంలో గ్రామ కార్యదర్శి సర్టిఫికెట్ తీసుకొని కేసు కట్టడంపై సూరిబాబు ప్రశ్నించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులను కూడా తాను అడిగానని వెరిఫికేషన్ లో ఫైనల్ చేస్తామని చెప్పటం విడ్డూరంగా ఉండదని ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబాలకు 1.60లక్షల సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి పత్రాలు అందజేసిన టిడిపి నాయకులు వెనిగండ్ల నాని..

● ఎమ్మెల్యే రాము, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబాలు..



**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ (నాని) అన్నారు. నందివాడ మండలం ఒద్దులమేరక గ్రామానికి చెందిన మెరుగుమాల వెంకటేశ్వరరావుకు వైద్య చికిత్సల నిమిత్తం లక్ష రూపాయల ఎల్.ఓ.సి మరియు గుడివాడ -సత్యనారాయణపురానికి చెందిన అల్లాడి రమణ అనే మహిళ వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.60వేల.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన మొత్తం రూ.1,60,000 ఎల్.వో.సి పత్రాలను గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో వెనిగండ్ల నాని బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే రాము.. కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ఎంతో పాటుపడుతున్నారని వెనిగండ్ల నాని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నేత నాని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తమ్మలపల్లి గ్రామ సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, టిడిపి నాయకులు సింగవరపు ప్రభాకర్, సాంబశివరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల బతుకుల్లో వెలుగు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ పథకం





**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదలను ఆదుకునేందుకు అందజేసిన ఎన్టీఆర్ భరోసా పింఛనును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనీ పట్టణ తెలుగుదేశం అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణీ పేర్కొన్నారు. గుడివాడ -16వ వార్డులో స్థానిక పార్టీ నేతలతో కలిసి ఆమె పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నే శ్రీనివాసరావు, బూసి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**11వ వార్డులో.. :** గత మూడు నెలలుగా ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్న కారణంగా నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను గుడివాడ పట్టణం 11వ వార్డ్ లో జరిగిన కార్యక్రమంలో దారం నాగమణి కి గత మూడు నెలల (30 వేల రూపాయలు) ఫించన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ మరియు టీడీపీ నాయకులు పట్టపు చిన్న, సయ్యద్ గఫార్, అస్మా లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వృద్ధుడికి పెద్ద కొడుకుగా, ప్రతి వితంతువుకి తోబుట్టువుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిని ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**36వ వార్డులో.. :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణి చేయుచున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణి కార్యక్రమం గుడివాడ 36వ వార్డు నాగవరప్పాడు నందు సోమవారం నిర్వహించారు. గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరావుల పిలుపు మేరకు మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మయ్య, పార్టీ నాయకులు దాసరి సురేష్ మరియు సచివాలయం అడ్మిన్ సెక్రటరీ ప్రసన్నవల్లి తో కలిసి వార్డులో పింఛను పంపిణి చేశారు.

## ప్రతి ఉగాది సర్వ శుభాలతో రావాలి





**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ప్రతియేటా ఉగాది సర్వశు భాలతో రావాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడివాడ చీఫ్ బ్రాంచి మేనేజర్ ఎం.జానకిరామ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వీరబ్రహ్మేం ద్రస్వామి ఆలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం, సాహితీ మిత్రుల ఆధ్వర్యాన ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వసుధ బసవేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు కళాశాల అధ్యాపకురాలు డా॥ ఎం. సువర్చల, విశ్రాంత ఉపాధ్యాయులు వంగీపురపు వీరరాఘవాచారి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. తొలుత కందెపు వీరభోగ వసంతరాయశర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీమిత్రుల ఆధ్వర్యాన నిర్వహించిన కవితల పోటీల్లో విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డా॥ పామర్తి లీలావతి, పివివిఎన్ రాజకుమారి, బత్తిన అగస్త్యేశ్వరరావు, ఆముదాల గోపిలను సత్కరించారు.

**వనితా విదర్భపురి ఆధ్వర్యాన పంచాంగం పుస్తకాల పంపిణీ.. :** వాసవీ క్లబ్ వనితా విదర్భపురి ఆధ్వర్యాన ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. పురోహితులను సత్కరించారు. మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ వనితా విదర్భపురి అధ్యక్షురాలు సిహెచ్ లక్ష్మీసురేఖ, కోశాధికారి గోకవరపు పూర్ణిమ, ఫాస్ట్ ప్రెసిడెంట్ జిల్లా సుధారాణి, తాతా రజని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

● ఐతవరం గ్రామంలో కలెక్టర్ లక్ష్మీ షా తో కలిసి గోకులం షెడ్డుకు శంకుస్థాపన

● లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,కలెక్టర్



**నందిగామ రూరల్,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది.ఒకటో తేదీ రావడంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాతో మరియు సచివాలయ సిబ్బందితో కలసి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మరియు కూటమి నేతలతో కలసి ఎన్టీఆర్ జిల్లా మండలం ఐతవరంలో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసారు.అనంతరం గోకులం షెడ్ల కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, "రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లను మన ఆంధ్రప్రదేశ్?లో ఇస్తున్నాం అని గుర్తు చేసారు.అదే విధంగ్గా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ సేవలు అందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోండి..

● ఎమ్మెల్సీ రాజశేఖరంకు సి.వై.ఎఫ్ మూర్తిరాజు బృందం వినతి.



**కాకినాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల వివిధ మతాలకు చెందిన వ్యక్తులు అనేకమైన వీడియోలు విడుదల చేస్తూ క్రైస్తవ సమాజాన్ని గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితికి స్వస్తి పలకాలని మనవి చేస్తూ ఎంతో సున్నితమైన, భావోద్వేగమైన ఈ సమస్యను సోషల్ మీడియాలో కొంతమంది కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతూ వీడియోలు చేస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంకు, కాకినాడ జిల్లా ఏ ఎస్పీ ఎం.జె.వి భాస్కరరావుకు సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు బృందం మంగళవారం వినతిపత్రం అందజేశారు. దీంతో ఎమ్మెల్సీ స్పందిస్తూ ప్రవీణ్ పగడాల మృతి చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కులమతాలకతీతంగా కలిసి జీవించాలన్నారు.ఈరోజుల్లో సోషల్ మీడియా ప్రజలను చాలా తప్పుదోవ పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ భావప్రకటన స్వేచ్ఛ ప్రకారం అందరూ అభిప్రాయాన్ని నిర్భయంగా తెలపవచ్చని కానీ కుల,మత ఉద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివైఎఫ్ అడ్వైజర్ కంభం అనిల్ జాన్సన్,సివైఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ దూడిపాల్ శ్రీనివాస్,ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, సివైఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వల్లూరి నానాజీ, పి జీవన్ పాల్, ఎస్ సామ్యూల్, కె జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎమ్మెల్యే రాము కృషి అభినందనీయం..

● నందివాడ మండలంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన టిడిపి నేత వెనిగండ్ల నాని, నాయకులు..



**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ప్రస్తుత వేసవి సీజన్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని) పేర్కొన్నారు. స్వర్గీయ గాదిరాజు వెంకటరామరాజు జ్ఞాపకార్థం కుమారులు నాగరాజు, రామకృష్ణ రాజు, కోటిపల్లి ధర్మరాజు, మరియు స్వర్గీయ తేరా బత్తుల పోతురాజు సంపూర్ణమ్మల జ్ఞాపకార్థం కుమారుడు చిన్న సుబ్బరాజుల దాతృత్వంతో నందివాడ మండలం పోలాసి వారి పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షిత త్రాగునీటి ఆర్వో వాటర్ ప్లాంట్ ను మండల నేతలతో కలిసి టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని) ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన దాతలను రామకృష్ణ, మండల టిడిపి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వామ్యులు కావాలని వెనిగండ్ల నాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ యార్లగడ్డ రవిబాబు, సీనియర్ టిడిపి నాయకులు చేకూరి జగన్మోహన్రావు, అందుగుల యేసు పాదం, సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, గ్రామ టిడిపి చింత కమలయ్య, పార్టీ నాయకులు మద్దాల రాజేష్, గొల్లపల్లి నాగబాబు, రామకూరి సాల్మన్ రాజ్, బండి సుబ్రమణ్యం, బొడ్డు ప్రకాశం, పండ్రినాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన గుడివాడ మహిళా వాకర్స్ సభ్యులు



**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** సోమవారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ క్రమంలో ముస్లీం మహిళలు బి బి జాన్, మున్నిరా, గాలీబి, హసీనా, జరీనా, షాహినా, షాజదా లకు నూతన వస్త్రాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం దీవెన మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో 12 గంటలపాటు ఉపవాసం ఉండి నియమనిష్ఠలతో నమాజ్ చేస్తూ అబద్ధం చెప్పకుండా నోట్లోని లాలాజలం సైతం కూడా మింగకుండా ఎంతో పవిత్రంగా ఈ మాసం మొత్తం ఉపవాస దీక్షలు నిర్వహించే ముస్లిం అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు, జిల్లా సెక్రటరీ గంగాధర్, ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ వి. ప్రతిమ, ట్రజరర్ ఎం. కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వృద్ధాప్య పెన్షన్ పంపిణీ



**నందిగామ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మంగళవారం ఆర్యవైశ్య సంఘ కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబా నేతృత్వంలో వాసవి మార్కెట్ వ్యాపారస్తులు రాచూరి జగన్నాథం రత్న కుమారి దంపతుల అల్లుడు కుమార్తె తవ్వ పవన్ కుమార్,ధనలక్ష్మి, చిరంజీవి రుద్విక, దేవాన్ వారి సౌజన్యంతో పదిమంది నిరుపేద ఆర్యవైశ్య కుటుంబీకులకు 500/రు రూపాయలు చొప్పున 5000/రు రూపాయలు వాసవి వృద్ధాప్య పెన్షన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయం వద్ద నూతన పాట దారులు నిబంధనలను పాటిస్తారా...?



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల నుండి వ్యాపారాలు చేసుకోడానికి కొత్తగా బహిరంగ వేలం పాట ద్వారా లైసెన్స్ హక్కు పొంది ఏప్రిల్ నెల నుండి కొత్త పాట దారులు ( కాంట్రాక్టర్లు )వ్యాపారాలు మొదలు పెట్టారు. భక్తులు కొనుగోలు చేసే వస్తువులు గతంలో కన్నా ఇప్పుడు రేట్లు పెంచారని భక్తులు వాపోతున్నారు? దేవస్థానం విధించిన రేట్లు ప్రకారం బోర్డులు ఎందుకు లేవు...? అధికారులు, పాటదారులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటారా..? చేతులెత్తేస్తారా..? అని స్థానిక భక్తులు, ప్రజలు చర్చించుకుంటున్నారు నూతన పాటదారులు ఆయా వ్యాపారాల వద్ద స్పష్టమైనటువంటి రేట్లు పట్టికలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి..?అలా పెట్టకపోతే పాటదారులు,ఆలయ అధికారులు లాలూచీపడ్డట్లే అని భక్తుల అనుమానాలు నిజమైనట్లు అవుతుంది..? చూద్దాం..? అధికారులు పాటదారులు ఎలాంటి చర్యలు చేపడతారో అంటున్న భక్తులు. ప్రజలు.భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న ఈ వ్యాపారులపై చర్యలు తీసుకునేలా స్పష్టమైన రేట్ల బోర్డులను ఏర్పాటు చేసేలా తక్షణమే స్థానిక అధికారులు చర్యలు చేపట్టాలి..? అన్ని భక్తులు కోరుచున్నారు. లేకపోతే దేవాలయ కమిషనర్ దాకా సమస్య వెళ్లే పరిస్థితులు కనపడుతున్నాయి.

# ముగిసిన టెన్త్ పరీక్షలు

- ఆఖరి పరీక్ష కు 22 మంది విద్యార్థులు గైర్హాజర్



**మైలవరం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మార్చి 17 వ తేదీన ప్రారంభమైన టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఆఖరి పరీక్ష (సోషల్ స్టడీస్)రాసిన విద్యార్థులు ఆనందంగా బయటికి వచ్చారు.చివరి పరీక్ష రాసి బయటికి వచ్చిన విద్యార్థులు స్నేహితులతో ఒకరికొకరు తమ ఆనందాన్ని పంచుకున్నారు.మండలంలోని 6 పరీక్షా కేంద్రాలు ఎంబిఎం జెడ్పి గర్ల్స్ హైస్కూల్, ఎస్ఏఎస్ఆర్ జెడ్పి హై స్కూల్, పుల్లూరు గ్రామ శివారు చిలుకూరువారిగూడెం జడ్పీ హైస్కూల్, మైలవరం గవర్నమెంట్ హై స్కూల్, మైలవరం జడ్పీ బాలుర హై స్కూల్, మైలవరం ఎస్ ఎస్ కె హై స్కూల్, మైలవరం వివేకానంద హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల నుంచి మొత్తం 1069 మంది రెగ్యులర్ స్టూడెంట్స్ పరీక్ష కు హాజరు కావాల్సి ఉండగా 22 మంది విద్యార్థులు గైర్హాజర్ కాగా 1047 మంది పరీక్ష కు హాజరయ్యారని ఎంఈఒ-2 ఎల్. బాలు నాయక్ తెలిపారు. అలాగే ప్రైవేట్ విద్యార్థులు 6 గురు విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వీరిలో ఒకరు గైర్హాజర్ కాగా 5 గురు విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఒ-2 తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాశారు.

# "ఉత్తమ ఉపాధ్యాయిని" డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతికి ఉగాది పురస్కారం..



**మచిలీపట్నం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** శ్రీవిశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పురిటిగడ్డ హైస్కూల్ కు చెందిన తెలుగు అధ్యాపకురాలు, జిల్లా విద్యాశాఖ చే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం రెండు సార్లు అందుకున్న డా.ఓలేటి ఉమా సరస్వతి జిల్లా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బచ్చుపేట వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన కవి సమ్మేళనం లో పాల్గొని చక్కని పద్య కవితను ఆలపించి ఆహుతుల మన్నలను అందుకున్నారు."కవికులమ్ముల గొప్ప కవితల విందుకు, తానెనిలవటంచు తగవులాడి, మావిచిగురు గిల్లు మాధురీ కోయిలా, రమ్ము! కైత పాడ రక్తి నిమ్ము" అని కవి పిలవడం కోయిలా ఇలా "చెప్పె, మత్తులో యువతయే చిక్కుకొనెను,నాకు భయమయ్యె రాలేను నవ్యకవివె,... భాధపడు వేళ పాటేల!పాడగలను"! అంటూ.. "నన్ను మన్నన చేయుడో సన్నుతింతు"అనడం. సంభాషణలతో కూడినఆటవెలది, తేటగీతి పద్యాలను రాసి, చక్కని స్వరంతో ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏ. పీ. ఎస్. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,ధర్మదాయ శాఖ జిల్లా అధికారులు, డాఓలేటి ఉమా సరస్వతిని ప్రశంసించారు. జిల్లా స్థాయిలో ఉగాది పురస్కారాన్ని ఇస్తూ, ఘనంగా సత్కరించారు. పలువురు ప్రముఖులు ఉమా సరస్వతికి శుభాభినందనలు తెలియజేశారు.

# ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో జాతీయ పతాక ఆవిర్భావదినోత్సవం



**జి.కొండూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో జాతీయపతాక ఆవిర్భావదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ జాతీయ పతాకం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులు జాతీయజెండా గురించి దేశభక్తి గీతాలు ఆలపించారు.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమేంటోలను చైర్మన్ అందచేశారు.

# పేదల కోసం సంపద సృష్టిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమం రూపొందించాం. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతి కొరకు స్వచ్ఛందంగా ముందుకురావాలి. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన వారు బంగారు కుటుంబంగా పరిగణించబడతారు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలాం సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, పింఛను, మంచి నీటి కుళాయి, కరెంటు, మరుగుదొడ్లు, డ్రైనేజ్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పిస్తాం.

**మార్గదర్శులకు సీఎం అభినందన..** పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన విక్రమ్ నారాయణరావు, వసంత శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు. దాతలిద్దరూ చెరో 15 కుటుంబాలను దత్తత తీసుకుని వారి బాగోగులు చూసుకోనున్నారు.

**పర్చూరు నియోజకవర్గానికి సీఎం వరాలు..** పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని సీఎం చెప్పారు.

# దర్జాగా కబ్జా...!

- అత్కూరు లో ఎన్ ఎస్ పి కాలువ మాయం
- అత్కూరు లో అక్రమంగా ఎన్ ఎస్ పి కాలువ పూడ్చివేత
- పట్టించుకోని ఎన్ ఎస్ పి, రెవిన్యూ అధికారులు





కబ్జాకు కాదేదీ అనర్హం అన్నట్లు భూ ఆక్రమణదారులు కాలువ కట్టలనూ వదలడం లేదు.కొంతమంది రైతులు తమ పొలాల పక్కన ఉన్న ఎన్ ఎస్ పి కాలువలు, బ్రాంచ్ కాలువల వెంబడి ఉన్న కట్టను ఆక్రమించి చదును చేసి పొలాల్లో కలుపుకుంటున్నారు.ఎన్ ఎస్ పి కాలువ కట్టలు చదును చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు వస్తాయని చెబుతున్నా, ఆక్రమణలు ఆగడం లేదు.ఇలా పంట కాలువలు (NSP కాలువలు)ను సదునుచేయడం వల్ల వర్షాకాలం లో వరదలు కారణంగా పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయి. ఎన్ఎస్పి కాలువల ఆక్రమణను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నిరుత్తినట్లు వ్యవహరిస్తుండటంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తు న్నాయి. వివరాలలోకెళితే......



**జి.కొండూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం ఆత్కూరు గ్రామ శివారు జంక్షన్ వద్ద ఎన్ ఎస్ పి ( ఆత్కూరు మైనర్) కాలువ ను దర్జాగా కబ్జా చేశారు.కె జి వై ఆర్ అండ్ బి రహదారికి రెండు వైపులా ఉన్న కాలువను కొంతమంది రైతులు పూడ్చి తమ పొలాల్లో కలుపుకున్నారు.ఆత్కూరు ఊరు బయట పెట్రోల్ బంకు సమీపంలో రహదారి కి కుడివైపున ఎన్ ఎస్ పి కాలువకు రెండు వైపు లా ఉన్న కట్టలను మంగళవారం జేసీబి తో అక్రమంగా తవ్వి ఆ మట్టిని కాలువలో పోసి కాలువ కనిపించకుండా చదును చేశారు.ఇలా కొందరు రైతులు ఎన్ ఎస్ పి కాలువ గట్లు ను దర్జాగా కబ్జా చేస్తున్నా సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమకేం పట్టనట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక రైతులు చర్చించుకుంటున్నారు. ఎప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆత్కూరు గ్రామంలో మైనర్ కాలువ ఆక్రమణను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

# హెచ్.ముత్యాలంపాడు లో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం

- పనులు ప్రారంభించిన ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్







**జి.కొండూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మండలంలోని హవేలి ముత్యాలంపాడు గ్రామంలో మంగళవారం ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులు,నిధులు, రోజువారి కూలి తదితర వాటి గురించి తెలియజేశారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.కొంతమంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాజ బ్రహ్మయ్య, చల్లా ప్రభాకరరావు ఫీల్డ్ అసిస్టెంట్ సరిపల్లి రమేష్, మేట్స్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో క్రైస్తవ సమాజం శాంతి ర్యాలీ





**కిర్లంపూడి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** రెవ.డాక్టర్ ఐ.షాలేం రాజు ఆధ్వర్యంలో డాక్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతికి నిరసనగా శాంతి ర్యాలీ మండల కేంద్రమైన కిర్లంపూడిలో చేపట్టారు. ఈ సందర్భంగా పాస్టర్ షాలేం రాజు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సమాజానికకి అనుమానం ఉందని, నిష్పక్షపాతంగా విచారణ జరిపించి,ఆ అనుమానం నివృతి చేయాలని డిమాండ్ చేశారు దైవ సేవకులకు,క్రైస్తవులకు, క్రైస్తవ ఆస్తులకు రక్షణ కరువైంది అని, ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.మండలంలో క్రైస్తవ సంఘాలు,ఆర్ సి ఎం చర్చి, సెయింట్ పాల్ లూథరన్ చర్చి, ఇమ్మానుయేలు ప్రార్ధనా మందిరం,చిన్న మంద తదితర సంఘాల దైవ సేవకులు, సంఘాల నాయకులు,సంఘ సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని నిరసిస్తూ కిర్లంపూడి రహదారి మీదుగా శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది మొదటిగా స్థానిక కిర్లంపూడి దళితవాడ నుండి ర్యాలీగా బయలుదేరి రామ తులసి పెట్రోల్ బంకు వరకు ర్యాలీ నిర్వహించారు. ఏనుగు వీధి కూడలిలో మానవహారంగా ఏర్పడి, దేశం లో, రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని, ప్రవీణ్ పగడాల కుటుంబ సభ్యులకు ఆదరణ చేకూరాలని ప్రార్ధనలు చేసారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కట్టు సూరిబాబు, మూరా చిట్టిబాబు, మురా చంటిబాబు, కట్టు నాని,సాదే బాబ్జి, గుద్దాడి శ్రీను, అధిక సంఖ్యలో మహిళలు,అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్లమన్నాడు లో గోపాలరక్ష పథకం అమలు



**పెడన,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** వడ్లమన్నాడుగ్రామంలో సంఘ అధ్యక్షులు కొణతం కృష్ణ అధ్యక్షత కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రవేశపెట్టిన "గోపాల రక్ష" పథకం క్రింద సంఘ పాల ఉత్పత్తిదారురాలైన పాలేటి నాగమణి కి లక్ష చెక్కును మంగళవారం పంపిణీ చేసిన జిల్లా పాలకవర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు. ఈ సందర్భంగా మన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు 2024-2025 సంవత్సరమునకు గాను మూడవ విడత బోనస్ గా డిసెంబర్ 2024 నుండి మార్చి2025 మాసములకు గాను ఏప్రిల్ మాసములో 18 కోట్లు రూపాయలు ఇచ్చుటకు పాలక వర్గము నిర్ణయము తీసుకోవడం పట్ల సంఘ పాల ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వారి పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ తోట సత్యనారాయణ కోటమి నాయకులుపెన్నేరు రమేష్ బాబు గరికిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రం ప్రారంభం

**ఆగిరిపల్లి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి జడ్పీ హైస్కూల్ రోడ్డు లో మానవహక్కులకై పోరాడు సాధించు ఉద్యామ సమస్త వ్యవస్థపకులు అయ్యంకి సురేష్ అధ్యక్షతన జరిగిన,ముఖ్య అతిథిగా ఆగిరిపల్లి మండల తశీల్దార్ పి ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ వేసవి లో ప్రజలకు చల్లటి ఉచిత త్రాగు నీరు, మజ్జిగ,అందించడం ఎంతో ఉపయోగకరమని,గత 10 సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. మండల కేంద్రమైనటువంటి వచ్చే ప్రజలకు త్రాగు నీటి వాటర్ కూలర్ ని ఉపయోగించు కోవాలని అన్నారు.విశిష్ట అతిధులుగా,డిప్యూటీ తశీల్దార్ పవన్ ,ఈదర గ్రామ సర్పంచ్ దొండపాటి ఏసుపాదం , బొద్దనపల్లి గ్రామ సర్పంచ్ నక్కనబోయిన వేణు , మరియు మండల బిజెపి అధ్యక్షుడు కొవ్వలి బాబురావు ,సినియర్ నాయకులు పాతూరి రవి, ఆగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి విక్టర్ బాబు , అధికారులు,ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

# 37 కోట్లతో అభివృద్ధి ఘనత కూటమి ప్రభుత్వానిదే : ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో పశువుల తొట్టి నిర్మాణానికి ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అనేది మొదలైందని, గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించి అవి నెరవేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లో సుమారుగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 37 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసామని,ఇంకా సి ఎస్ ఆర్ నిధులతో డ్రైన్లు, మంచినీటి సదుపాయాలు వంటి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనా.?... వద్దు బ్రో..!

- ట్రంప్ వచ్చాక అంతర్జాతీయ పర్యాటకుల్లో గుబులు
- అమెరికా ట్రిప్పులను రద్దు చేసుకుంటున్న విదేశీయులు

- పర్యాటక రంగం ఈ ఏడాది 5.5 శాతం పతనమయ్యే అవకాశం
- ట్రంప్ విధానాలతో పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం



**లీడ్స్ (యూకే),ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ప్రపంచంలో అత్యుత్తమ పర్యాటక దేశాల జాబితాలో అమెరికా టాప్-3లో ఉండడం పరిపాటి. శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, షికాగో వంటి నగరాలు, అక్కడున్న జాతీయ పార్కులు, వినోద కేంద్రాలు అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్శిస్తుంటాయి. 2023లో 66.5 మిలియన్ల మంది అమెరికాను సందర్శించినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. 2024లో ఈ సంఖ్య మరింత ఎక్కువేనని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ ఏడాది పరిస్థితి మారిపోయింది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఇతర దేశాలతో సంబంధాలు దెబ్బతింటున్నాయి. విదేశీ ఉత్పత్తులపై ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. అక్రమ వలసదార్ల పేరిట వేలాది మందిని బలవంతంగా బయటకు తరిమేస్తున్నారు. ఈ పరిణామాలన్నీ కలిసి పర్యాటక రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. అమెరికాలో పర్యటించాలని నిర్ణయించుకున్నవారు సైతం పునరాలోచన చేస్తున్నారు. అమెరికా పట్ల ప్రపంచ దేశాల దృక్పథంలో మార్పు కనిపిస్తోంది. అమెరికా పర్యాటక రంగం ఈ ఏడాది కనీసం 5.5 శాతం పతనమయ్యే అవకాశం ఉన్నట్లు పరిశోధక సంస్థ 'టూరిజం ఎకనామిక్స్' అంచనా వేసింది. ఈ మేరకు ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. పర్యాటక రంగం ఈ ఏడాది 9 శాతం వృద్ధి చెందనున్నట్లు ఇదే సంస్థ గతంలో అంచనా వేయడం గమనార్హం. ప్రధానంగా డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన టారిఫ్‌లు, వాణిజ్య యుద్ధంతో పర్యాటకానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం కనిపిస్తోంది. ఈ ఏడాది టూరిజంపై జనం చేసే ఖర్చు 18 బిలియన్ డాలర్లు తగ్గనున్నట్లు అంచనా. అమెరికా పర్యాటకానికి కెనడా ప్రజలే అతిపెద్ద వనరు. కెనడా ఉత్పత్తులపై 25 శాతం సుంకాలను ట్రంప్ విధించడం కెనడా పర్యాటకులకు నచ్చడం లేదు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి కెనడా నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్యలో భారీగా తగ్గుదల నమోదవుతోంది. కొన్నిసార్లు ఇది 45 శాతంగా ఉంటోంది. అమెరికా ప్రయాణాలకు డిమాండ్ తగ్గడంతో విమానాల సంఖ్యను తగ్గించాల్సి వచ్చిందని ఎయిర్ కెనడా ప్రకటించింది. అమెరికాకు వెళ్లడానికి జనం ఆసక్తి చూపడం లేదని వెల్లడించింది. అమెరికాకు ఇప్పటికే ట్రిప్పులు ప్లాన్ చేసుకున్నవారిలో 36 శాతం మంది వాటిని రద్దు చేసుకున్నారని కెనడియన్ మార్కెట్ రీసెర్చర్ 'లెగర్' తెలియజేసింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది కెనడా నుంచి అమెరికాకు ప్యాసింజర్ బుకింగ్‌లు 70 శాతం పడిపోయాయని ఏవియేషన్ అనలిటిక్స్ కంపెనీ 'ఓఏజీ' ప్రకటించింది. పర్యాటకుల రాక తగ్గుతుండడం పట్ల యూఎస్ ట్రావెల్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తంచేసింది. కెనడా నుంచి పర్యాటకుల సంఖ్య 10 శాతం తగ్గినా 2.1 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని స్పష్టంచేసింది. 1.40 లక్షలు ఉద్యోగాలు ఊడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంది. అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ వాతావరణం మారిపోయిందని, పర్యాటకులకు అది అనువుగా లేదని విదేశీయులు అభిప్రాయపడుతున్నారు. విదేశీయులు, వలసదార్లతోపాటు స్వలింగ వివాహాల పట్ల ట్రంప్ ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అందుకే ఇప్పుడు అక్కడికి వెళ్లడం క్షేమకరం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పశ్చిమ యూరప్ ప్రజల్లో ట్రంప్ ప్రభుత్వంపై స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తోంది. ఇటీవల ఒక సర్వేలో బ్రిటన్‌లో 53 శాతం, జర్మనీలో 56 శాతం, స్వీడన్‌లో 63 శాతం, డెన్మార్క్‌లో 74 శాతం మంది ట్రంప్ సర్కారుపై ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు. అమెరికాపై ఈ స్థాయిలో వ్యతిరేకత కనిపించడం 2016 తర్వాత ఇదే మొదటిసారి. అమెరికాకు పొరుగు దేశం మెక్సికో నుంచి కూడా అధికంగా టూరిస్టులు వస్తుంటారు. ట్రంప్ తొలి హయాంలో మెక్సికో టూరిస్టుల సంఖ్య బాగా తగ్గడం గమనార్హం. అప్పుడు మెక్సికో నుంచి విమాన ప్రయాణాలు 3 శాతం తగ్గాయి. 2025లో కూడా 2024తో పోలిస్తే ఇప్పటికే 6 శాతం తగ్గాయి. అమెరికాకు వెళ్తే అరెస్టయ్యే, నిర్బంధానికి గురయ్యే ప్రమాదముందని చాలా దేశాలు తమ పౌరులను అప్రమత్తం చేస్తున్నాయి. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాయి. అమెరికాలో పర్యటన కష్టంగా మారుతోందనే ఉద్దేశంతో అంతర్జాతీయ టూరిస్టులు ప్రత్యామ్నాయాల వైపు దృష్టి సారిస్తున్నారు. బెర్ముడా హోటళ్లలో బుకింగ్‌ల కోసం ఆరా తీస్తున్న వారి సంఖ్య భారీగా పెరిగింది. అమెరికా పర్యటనలు రద్దు చేసుకుంటున్నవారు యూరప్ దేశాలను డెస్టినేషన్‌గా ఎంచుకున్నారు. 2026లో ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్ కప్ అమెరికా, కెనడా, మెక్సికోల్లో జరుగనుంది. 2028 ఒలింపిక్స్ అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ పర్యాటకుల్లో భయాందోళనను తొలగించడానికి అమెరికా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188